అలుగురాజు
ప్రథమ భాగము

★

కవిబ్రహ్మ
ఏటుకూరి వేంకటనరసయ్య

★

ప్రకాశకులు
ది మోడరన్ పబ్లిషర్సు
తెనాలి

*

సర్వజిత్తు
వసంతము

*

జానకిరాం ప్రెస్
తెనాలి

*

ప్రతులు
౧౦౦౦

*

మూల్యము
౧ రూ ౦

తొల్లి సడల్ప కిప్పటి విధుల్ నిరసింపక ప్రాఁత క్రొత్తలం
దుల్లము సేర్చి దేశికవితోచిత మార్గములన్ గమించు మా
కొల్లని దేమికద్దు ? వివిధోజ్జ్వల కావ్యకథార్థయుక్తులం
దల్లరిపాలుగాని కవితాసవ మానద మెల్ల వేళలన్.

ఇది యొక మహావాక్యము. దీని కిపుడే సమగ్రవ్యాఖ్య చేయ వీలుపడదు. మా రచింపఁ బూనిన భాగము లన్నియు నొడ్డెక్కిన పిదప దీని యానుపానులు మూల ముట్టుగఁ ద్రవ్వఁ గలము.

ప్రతిభాగమునకుఁ బరిచయవాక్యము లవసర మగుటచే నిందొకటి రెండుమాటలు లుగ్గడింపక తప్పినది గాదు. ఈ వీరభారత మంతయు నైదు మహాఖండములుగా వ్రాయఁబూనితిమి. ఇప్పటికి దీనితో నాల్గుభాగములు మాత్రము పూర్తి యయినవి. అయిన వానిలో నొక అలరాజు మాత్రము ప్రకటితము గాలేదు.

ప్రతి మహాఖండమునకు రెండేసి భాగములుండును. ఈ క్రమమున నీ గ్రంథ మంతయుఁ బది భాగములుగా విభక్త మగును. తన్నామానుక్రమ మీవిధముగ విభజించితిమి. అలుగురాజు, అన్నపెద్దన్న, బ్రహ్మనాయఁడు, నాయకురాలు, మగువమాంచాల (బాలచంద్రుఁడు) అలరాజు, కన్నమదాసు, యుద్ధఖండము. బ్రహ్మగీత (చాపకూటి సిద్ధాంతము) వీరపూజ.

మఱొకమాట : పూజ్యశ్రీ మేకా గన్నయ్య చౌదరిగారి వీరభారతము నందుఁ దొలిపూజ లందికొనిరి. వారి సాహిత్య సౌహిత్యము లమరము లజరము లగుఁగాక.

ఈ మహాగ్రంథ రచనకుఁ బురికొల్పి మా యుద్యమము నకు జవము, జీవము గల్పించిన సోదరాంధ్రుల నెల్లపు డుపచరింతుము.

గ్రంథకర్త.

కథాప్రవేశము

౧౧ వ శతాబ్దమునకు లోపయినమే చోడులు చందవోలు రాజధానిగా వెలనాటి పరగణా నేలుచుండిరి. వారిలోఁ గులోత్తుంగ రాజేంద్రచోడుఁడు వీను మిగిలినవాఁడు. వీని కడ నండూరి కొమ్మన ప్రధానామాత్యుఁడుగా నుండెను. ఈ రాజు కడచన్న పిదప నితని కొడుకగు రెండవ గొంకఁడు పట్టాభిషిక్తుఁ డయ్యెను. ఈతని కాలమునను గొమ్మనయే సచివశేఖరుఁడయి కార్యఖడ్గముల రెంటియుఁ జాలినవాఁ డనిపించుకొనెను. వీని సాచివ్యము వెలనాటి చోడునకు నుత్తరార్థమున రెండవ గొంకనికిఁ బూర్వార్థమున స్థిరపడి యుండ వచ్చును. ఈ గొంకనికే సింహళ దేశస్థులు ధవళశంఖములు కానుకపెట్టి వెలనాటి ముత్యాల వ్యాపారము సాగించుకొనిరని ప్రతీతి కలదు. అందుచే నితనికి ధవళశంఖ మహారాజని నామాంతరము సైతము స్థిరపడి పోయినది. ఇతఁడు బౌద్ధమతావలంబి.

ఇదే సమయమున నుత్తరదేశమునకు మహమ్మదీయుల పోటెక్కువై పెక్కురు వలస పోసాగిరి. వారిలో హైహయ వంశజుఁడును దురదృష్టవంతుఁడు నైన మన యలుగురాజొకఁడు. వీని కులమంత్రి యగు రేచర్ల దొడ్డనాయఁడు రాజానుమతి వడసి సుభిక్షములగు దేశము లరయుటకై బయలుదేరి కొంతకాలమున కాంధ్రదేశము సొచ్చెను. ఇచట బౌద్ధులకు వైదికులకు నెడతెగని మతవైషమ్యము లేర్పడి యుండెను. ఈముగ తెగలన్నిటికిఁ గేంద్రమమరావతీనగరము.

ఈ వీలెఱిఁగి దొడ్డనాయఁ డమరావతిలోఁ బీటవెట్టెను. తంత్రాంగపరుఁడైన పృథుశర్మతో మైత్రి నెఱపెను. ఇన్నిటికి బౌద్ధమత విధ్వంస మాశర్మ గోరెను. అలుగురాజున కాంధ్ర దేశాధిపత్య మయ్యమాత్యుఁ డభిలషించెను. అందుచే నుభయులీ విషయమునఁ జేతులు గలిపి పాటుపడఁజొచ్చిరి.

ప్రథమ ఖండము

నాఁడు బుద్ధజయంతి. ఇందులకుఁగా ననదవోలు నుండి బౌద్ధపదాచార్యుఁ డమరావతి కేతెంచెను. ఈని రక్షణార్థము గొంకరా జనుచరులఁ బంచెను. వారిటకు వచ్చినదాది శర్మ పుత్రులకు లోఁగి లంచగొండులై బౌద్ధగురుని దెగటార్చుటకు వేగకమున్నఁ గృష్ణాతటమున ననుపు గాచిరి. ఈకుట్ర దెలిసి బౌద్ధగురుఁ డటురాక తక్కెను. ఈ చిత్రవధ కన్నులారఁ జూచుటకుఁ బృథుశర్మ బౌద్ధవాటి కెడగా శివనందుల గట్టె దాపున కేతెంచెను. లోఁగడ యేర్పాటు ప్రకారము దొడ్డనాయఁడును సంకేతస్థానమున కేతెంచెను. కాని యీ వదక మతని కేమాత్రము దెలియదు.

ఇంతలో దగదొట్టి వచ్చిన మొక మొకఁడు పొంచిన వారిపైఁ దారసిల్లెను. అందొకఁ డదాటున దానిపై కడరించిన బాణ మొండు గుఱితప్పి పృథుశర్మకుఁ దగిలెను. అచటన నిలిచి యీ తతంగ మంతయుఁ దిలకించు దొడ్డన విభ్రాంతి పడి తోడనే వారి నిర్వుర మర్దించి శర్మను దేర్చి తెలవాఱక మున్నె యొక జీర్ణ దేవాలయమునకుఁ జేర్చెను.

ద్వితీయ ఖండము

ఆ ఘాతుకులు తమ్ముఁ బృథుశర్మ మోసగించెనని తెలిసి నేర్పుగ బౌద్ధులంగలిసి వాని బాహువు లడఁచి గాయ పఱిచిరి. ఈ దౌష్ట్యమునకుఁ దాళలేక శర్మ దొడ్డనాయనితోఁ గూడి పాలమాచాపురి కరిగెను.

తదాది నిచటఁ గలఁత లెసఁగెను. బుద్ధజయంతినాఁడు బాపనులఁ బట్టపగ్గములు లేకుండెను. అందుచే బౌద్ధగురుఁడు భయపడి గొంకరాజుద్వారా చందవోలునుండి మాష్టీల రప్పించెను.

ఇట్లుండ నొకనాఁ డేటిరేవు కడ బ్రాహ్మణ భిక్షుకులకు వాఃకలహ మారంభ మయ్యెను. ఈ మూలమునఁ గళ్యాణపుర శైవజనుల మతదౌష్ట్యము లొక్కెత్తున బయలుపడినవి. ఇదంతయు గమనించు మాష్టులు భిక్షుకున కండయై భూసురుని దంగఁగొట్టిరి. అంతఁ బోక తమ పెంపుడు పిచుకల నెగయ విడిచి బ్రాహ్మణుల ఫాలతల గంధాక్షతల ముకుడొప్పలఁ బొడిపించి మున్ను బౌద్ధులఁ బఱిచినపాట్లకుఁ బ్రత్యామ్నాయ మొనరింప సాగిరి.

తృతీయ ఖండము

పృథుశర్మ ప్రేరణమున నలుగురాజు చేదిదేశము వీడి యాంధ్రభూమికిఁ బయన మయ్యెను. తాను రాచశేవితో నరుదెంచిన నిచటిపాలెగాండ్రు సైఁపరని పృథుశర్మ సమాలోచించి కార్తవీర్యార్జునుఁ డొనర్చిన పాపనివృత్తి కలుగు

రాజు జేడిమాను గుడ్డలు ధరించి తీర్థసంసేవకు బయలుదేర ననియు నా యుడుపు లెచటఁ జెల్లఁబడిన నాతఁ డచట నెలవుకొను ననియు నెల్లకడలఁ జాటుచుఁ దన్నోదార్చుచు నమరావతికిఁ గొనివచ్చెను.

ఆరాజుదయసంధ్య సకుటుంబముగఁ గృష్ణాతీర్థమునఁ గ్రుంకు నెడ మాష్టు లెన్నో దౌష్ట్యము లొనర్చిరి. వారి ప్రేరేపణ భట్టుఁ డొకఁడు గొంకరాజు నగ్గించి యల్లురా జాగ్రహమునకు గుఱియయ్యెను. దానికిఁ బ్రతిగా దొడ్డన బిడ్డ లాబట్టు మెడలో నినుపకడ్డి దవిలించి మెలిత్రిప్పి తగు నెడ మొఱపెట్టుకొమ్మని తఱిమి పలికిరి.

చతుర్థఖండము

ఈ సీలివార్తలు చండవోలున కంతలోఁ నెగఁబ్రాకినవి. తోడనే గొంకరాజు కొలుఁవై పరాజితుల నీసడించుచుండెను. ఇంతలోఁ బరాభూతుఁడగు భట్టుఁ డెగఁజేఁదుకొను చేతెంచి కృష్ణాతటమునఁ జరిగిన భంగపా టుగ్గడించు చుండెను. మాష్టుల పీచమణఁప నలుగురా జంపిన దూతలు చండవోలు వీధులం బడి యెవరిని గైకొనక గొంకని కొల్వు సొచ్చిరి. సొచ్చి పిఱుదీయక పన్నిదములు సఱచిరి. మాష్టులోడిన గొంకరాజపుత్రిక ననుగురాజున కిచ్చునట్లును దామోడిన నలుగురాజు సబాంధవుఁడై గొంకని గొలుచునట్లును నేర్పాటులు జరిగినవి. తుట్టతుదకు మాష్టులోడిరి.

పంచమఖండము

గొంకఁ డనుకొన్న ప్రకార మబుసురాజునకు బిడ్డనిచ్చి పలనాటి కరణము క్రిందఁ జదివించెను. అబుసురాజు కొన్నాళ్లందుండి సభార్యముగ నొకచోట నివాస మేర్పఱుచుకొనెను. శర్మకిది గిట్టక కొమ్మనతోఁ గలిసి యిరువీళ్ల నవాంతము గూలఁద్రోయ నాలోచించుచుండెను.

ఈ విషయమై కొమ్మనపత్ని పేర్మిని యుంపుడుకత్తెయగు పైడంత పాపసాని కింతమేపి తన పెంపుడు కూఁతురు రాజ్యశ్రీతోఁ గుట్రనడుప సాగినవి. ఆ బిడయుఁ బృథుశర్మకు భార్య యయినట్లు తన్నతఁడు మోసగించి బౌద్ధులఁ గలిసి నట్లు కొమ్మన పత్నికడ నాటక మాడఁదొడఁగెను.

ఇంతలోఁ గొమ్మనవచ్చి పృథుశర్మ నిర్యాణము చెందెననియుఁ దచ్ఛవపరీక్ష నేఁడు జరుగుననియుఁ జెప్పి ఆ శవమును స్వాధీనమొనర్చుకొను నుపాయము వారికిఁబోధించి యప్పటిప్పుడే కొంపెగిరిపోవు నట్లిల్లంత గొల్లున నేడ్పించెను. ఇది కర్ణాకర్ణికగా గొంకనికిఁ దెలిసి మంత్రిని రప్పించి తన కైన మోసమేమని యడిగెను.

దుఃఖార్తుఁ డైనట్లు నటించు కొమ్మన్న పృథుశర్మ తన మఱఁది యనియు మాతరశ్రీయను పేర బౌద్ధులఁగలిసి యేడాది క్రితమే తప్పించుకొనిపోయెననియు నతని సతి గోడు వినఁజాలకుంటి మనియు సంస్కారము నిమిత్తము తచ్ఛవము తమ కీవలెననియు నృపతిని బ్రార్థించెను.

బుద్ధరాజిపి సడికట్టి కొమ్మన ఘటకుఁ డనియు శర్మను క్షీరసాయన మూలమున రూపవికృతి గలిపించి బౌద్ధపదాచార్యునిగా నొనర్చెననియు నతఁడు భూర్జపత్రము మ్రింగి త్రుంగుట మన గుట్టుమట్టుల నెఱింగించుటకే యనియు భూపతి కెక్కుఁ జెప్పి తన్నుఁ గనుఁ గొనుండ నట్టువాట్లు వేసెను.

మంత్రి కిది తెలిసి రాజ్యశ్రీ శర్మ కెల్లాలైనట్లు నిరూపించి రాచనగరికంపె కలువో నేడ్పించి యాతని ముపాయముమై సంపాదింపఁ గలిగెను.

షష్ఠ ఖండము

పృథుశర్మను సమాధి చేసిరి. బుద్ధరాజనుమానమున నాత్మీయులఁ గొందఱ నటఁ గాపువెట్టెను. కొమ్మన్న యొక నాఁటి నడిరేయి శర్మ సమాధికడ కేగి దానిని కుళ్ళగించి దట్టెమును పై కెత్తి శవ గర్భస్థముగు భూర్జపత్రమునుగ్రహించి విషయమునంతయు నాకళించుకొనెను.

ఇంతలో నావులింత లెసఁగి పెఱలున్నారనుశంక నాశవమునకు వీరపూజలు సలుపవచ్చినట్లు నటించి తన మేని యాభరణములు కొన్ని కళేబరమున కలవరించి దాని నెప్పటియట్లుంచి గృహాభిముఖుఁ డయ్యెను. ఈ విషయ మెఱిఁగి పోయిన కాపరులు బుద్ధరాజునకు దీని నామూలాగ్రముగ వినిచిరి.

కొమ్మన్న రాకకు శివతాతిప్రభృతు లంట వేచుచుండిరి. ఇంతలో నమాత్యుఁ డేతెంచెను. వచ్చుటె తడవుగ శివతాతి ప్రభృతులు వ్యగ్రులై రాజ్యశ్రీ మన గుట్టుమట్టులు

ప్రభువునకు నివేదించెననియు, ఇంతకంతయుఁ బై డంతపాపసాని మూలమున నాపె వెలార్పవలసివచ్చెననియు లబ్బిన మొత్తుకొనిరి.

కొమ్మన పైకె నొచ్చుకొన్నట్లు నటించి వారికి భూర్జపత్రమందలి విషయ మావేదించి బౌద్ధకూట విధ్వంసమునకుగా రహస్యమార్గమున నమభానతి కంపి తాను శయనాగారమున కేగెను.

తెలవాఱుసరి కూపు వెడలరాదని ప్రభుత్వమతని కాజ్ఞాపత్రమంపినది. తా నా విపయ మూమూలనెఱిఁగి తన గూఢచారుల గతు లేమగునోయని త్రొక్కులాడఁజొచ్చెను. తన పత్ని లోగడ నా చిక్కులన్నియుఁ దొలఁగఁ కట్టుబాట్లేర్పఱచి వచ్చినదిగాన భర్త నోదార్చి లోనికిఁ గొంపోయెను.

సప్తమ ఖండము

శివతాతి ప్రభృతులు పట్టుపడిరి. వీరి నడచి తెచ్చు రాజభటులు చందవోలున కెడదవ్వుననున్న మామిడితోఁపులోని కలకల మారయ నేగిరి. బంధితుల హస్తములు మాత్ర మేమరకుండిరి. ఆ సందడిన కొమ్మనపత్ని పంపిన వ్యక్తులు శివతాతి ప్రభృతులఁ దప్పించి తమచేతులు భటుల కరములందుఁ జొనిపిరి. వా రాదమఱచి యుంటచే నీ తిరుమఱుపులంతగా గమనింపలేదు. పిదప నిరువాఁగులవారికి సిగపట్లై రాజాస్థానమునకుఁ జేరిరి.

ఆ పనిలో సుధన్వుఁడు రాజ్యశ్రీ వేషమున నురి దవిలించుకొని గుటగుటలాడుచున్నట్లు నటించెను.

భటులనుండి తప్పించుకొన్న శివతాతి కొమ్మన్న పత్ని పంపిన యంబరాదుల నలవరించుకొని యామె నా చెల్లెలని సుధన్వునిపైఁ బడి యంగలార్చెను. మూఁగిన మూఁక లౌను కానోపునని కొంత సానుభూతి నెఱపి తమ కోరినట్లు వారిని గొంత దవ్వనిచి వచ్చిరి.

ఈవార్త చందవోలున కేగఁ బ్రాఁకినతోడనే గొంకరాజు వారి నన్వేషింప వలఁతులగు భటాగ్రణుల నంపెను.

శివతాతి సుధన్వు లాఁకు వేసముల నూడ్చి మార్గముబడి విషయాంతరమునకు దరిరి.

మంత్రి శ్మశానమున కేఁగ రాత్రి సుధన్వుఁడు నేల మాళిగలో బంధితురాలైన రాజ్యశ్రీని దప్పింప నటకేగెను. అందుఁ బలుచిక్కులకు లోనై యామెను దప్పించి మంత్రి గృహమునకుఁ జేర్చి శివతాతి ప్రభృతుల విడిపించుటకుఁగా మాకందవనమున సంకేతము నెఱపెను.

ఈ విషయ ముగ్గడించుకొను వీరిర్వురు మధ్యాహ్నమున నొక కుంటగట్టు చేరి విశ్రమించిరి. వీరి యాగడ సరయ వచ్చు రాజభటులు నిటకుఁ జేరిరి. తోడనే ప్రసుప్తులగు వారిని లేపి పరీక్షకుఁ గడఁగిరి.

వీరు ప్రత్యుత్పన్నమతులు గాన మేము రాజభటులము మీరే ద్రోహులని కథ నడ్డముగాఁ ద్రిప్పిరి. కడకొండొరులు భూ నా బొడ్డుపాలని యెవరిత్రోవ వారేగిరి.



కృతిస్వామి

కృతిస్వామి

శ్రీ మేకా గన్నయ్యచౌదరి గారు

కృతికన్యకు ముఖతిలకము
మతిమద్గుణ వర్ణనమ్మె మత్కృతికన్యా
వ్రత మెట్టిదో ? సుశ్లోకుఁడు
పతియయ్యెన్ సుకృత మొకరిపాలిటి సొమ్మా !

తమకీర్తిధ్వజ మిమ్మహాంధ్ర ధరణిన్ స్థాపించి దీపించు ను
త్తమ ధీశాలురు చన్నమా[illegible]మ్ముల్ కళాదేవతా
శ్రమరంగమ్ము లపారగౌరవ కథాస్థానమ్ము లంచు కృతి
ప్రమదామానససూనసాయకుఁడు సంభావించు నశ్రాంతమున్.

ఈ మధురాశయమ్ము లుపయోగించినదాది కళాతపః ఫల
శ్రీమహితప్రమోద రసచిత్తు మెలర్ప నొకర్డు * పండిత
గ్రామణి నంపె మా కడకు [illegible]సభాజనుఁ డస్మదీయ కా
వ్యామృతపానమత్తుఁ డతఁ డిన వాక్యము [illegible]రించితిన్.

---

* శ్రీ [illegible]

కొన్ని వసంతముల్ గడచెఁ గోకిలకంఠము మూఁగవాఱి న
ట్లున్న మముం బదింబది తదుక్తవిధుల్ పేరరేపఁ జొచ్చె నీ
సన్న గ్రహించి కొందఱు రసజ్ఞులు మేల్పడిరైన నొక్క మా
గన్నయ నాయకాగ్రణికి గాదిలినెచ్చెలి కీఁదలంచితిన్.

ఇది యొకనాఁటి సంఘటన మిర్వురకీకృతి సంగతార్థముల్
పొదలిన వప్పుడీ వినయభూషణుఁ డువ్వన నవ్వి మీకృతుల్
చదువని వారు లేరు రససంగతిఁ దేలనివారు లే రిటుల్
కొదికెద రేల? త్వత్కృతులు కోళ్లయికూసిన వాంధ్రమండలిన్.

నాకతి ప్రీతిఁగొల్పుఁ బలనాటి మహాత్ముల గాథలన్నునన్
గాకతి వంశగాథలనినన్ విపులాంధ్రయశో విభూషణ
శ్రీకము లాత్మవిక్రమ వశీకృతలోకము లాచరిత్రముల్
వాకొన నున్న నో రసరి వ్రాయకయున్న కలమ్ము కాల్పనా ?
ఈయభిమాన మిందునుదయించు తృణమ్మునకైన నాత్మలోఁ
బాయదు వారిశౌర్యవిభవమ్ములు వాకొని వారిప్రాభవ
న్యాయ విధమ్ము లూఁకొని యనారతభారత వీరపూజలన్
జేయు మహాకవుల్ కవిత సెప్పిన నొప్పరి కింతురే ప్రజల్.

మానవుఁ డిజ్ఞితజ్ఞుఁడు భ్రమప్రమలన్ గనుగల్గి సప్తసం
తాన సమృద్ధిమై నెసఁగినం జెడఁ డంద్రుబుధుల్ నిజమ్ముగా
నీ నవఖండమండిత మహీవలయమ్మున శాశ్వతార్థముల్
తానఘుఁగాఁగ నొక్క కృతికర్తయు, భర్తయు, దక్క నెక్కడన్.

నేను యశోభిలాషినయి నిస్తులకావ్యజగత్ప్రభుత్వ స
స్థానము లాసచేయఁ బెదతాతకతమ్ముఁడన నింతవాఁడనై
"నానను" భావమే తనగుణప్రతిభాస్థిరతావిభూతి కే
దేనిఁ బ్రసిద్ధచిహ్న మొకఁడేర్పఱుపన్ బ్రయతించు నిచ్చలున్.

చౌదరి లక్ష్మయాగ్రణికి సాటెవఁడం చపుడప్డు రచ్చలన్
మూదలచేయుచున్నెడ సమూహ మొనర్చు మదంతరాత్మలోఁ
బాదుకొనున్ దదీయగుణబంధురతుందిల విగ్రహమ్ము సొం
పాదృతిపెంపు, నూరివ్యవహారము తెంపొకఁడొక్కఁ డుజ్జియై.

ఆ దివ్యమూర్తి భావాంబరవీథిలో
ధళుధళుక్కను ధ్రువతారనైతి
ఆ నిత్యమందహాసాంకూర రేఖలోఁ
గగ్గిపోవని మల్లెమొగ్గనైతి
ఆ ముగ్ధమోహన ప్రేమసరస్సులోఁ
బరువులెత్తెడు పాలతరఁగనైతి
ఆ నిర్భరవ్యవహార సూత్రమ్ములో
గ్రుక్కదిప్పని సాధకుండనైతి
ఆ మహాజ్ఞాన వార్థియం దప్పుడప్పు
డెన్ని విజ్ఞానరత్నంబు లేరుకొంటిఁ
దాత దిద్దిన నా కింత దనుక నెట్టి
యెడరు దోసరదు మత్పుణ్య మేమిసెప్ప?

జాష్టి పలీనులలో ను
త్కృష్టము తాతయ్య జన్మ మిహపరములకై
యిష్టాపూర్తము లొనరిచి
తుష్టులఁ గావించె శుభయశోధనము వారిన్ .

అతఁడు పునరుద్ధరించె విష్ణ్వాలయమ్ము
భక్తజనకోటి కన్నుల పండువౌలయ
మహిత ప్రాకార కళ్యాణమంటపములు
చక్కఁబడినవి తనచేతి చలువకతన .

కొన్ని తరముల తరబడి కూచిపూడి
కాణయూచిగఁ గాలమ్ము గడపినారు
తాతపాదు లఖండ విద్యావిధాన
గౌరవనిధాన భోగైక కాములగుచు .

మా మేకావులజుల కీ
గ్రామము నెలవైనదాదిగా నిరువీళ్ళన్
మామలుగా జామాతలు
గా మెలఁగితి మన్నమెప్పు గలుగఁబలికితిన్ .

తాతకతమ్మునన్ ధనము, త్యాగము, భోగము, శీలమబ్బెనం
చాతత భక్తిచూపితివనా? శుభమస్తు భవత్ప్రవృత్తికిన్
బ్రీతిఘటిల్లె మీ యెఱుకపేరిట మా కొనరించు సత్కృతుల్
చేతమునించుఁగానఁ గయిసేయుము మత్కృతినన్నమన్నదిన్.

తెలఁగాణ్యాన మహిమస్థైర్యంబు ప్రకృతిరత్నం బస్థిమై శ్రద్ధమై
వెలయింపఁగ సమకట్టితిఁ దన భుజావిఖ్యాత విక్రాణ నో
జ్జ్వలకీర్తిద్యుతు లుత్తమాశయ రహస్య స్థానముల్ తత్కాల
స్థలమాహాత్మ్యము లస్మదీయకృతి కాంతాక్రాంతనై పథ్యముల్

రావెళవంశజుల్ తొలుత రాజకులాగ్రణులైన కాకతీ
యావనినాథులన్ గొలిచి యచ్చటమంత్రులు దండనాథులున్.
భూవిభులాత్మబంధువులు భూరియశోవిభవాభిరాములై
ఈ విపులాంధ్రమండలము నేలిరి తత్కుల మెన్నఁగోవలై.

ఈకమనాట నింటికిఁ బదింటికి నయి గోత్రము లుత్క్రమమ్ములై
ప్రాంకట ప్రాభవసమ్మరుల పాలయి నిల్చిన దిట్టిశాఖలం
దీకృతి నాయకాగ్రణి సమిస్థకటుంబి తదీయమైన మే
కాకుల మొప్పఁగ మమ్మకుల కైరవలక్ష్మికిఁ గర్ణికాభమై.

అందతిశాంతి దాంతిపరుఁ డంజలి సౌందరి రంగమాంబికన్
సుందరిఁ బెట్టవట్టి పరిశుద్ధుల నాల్గురు పుత్రులం గనెన్
కుందసమానకీర్తు లరికోటి భయంకరమూర్తు లాశ్రితా
నందనపూర్తు లాయువుర నందనులాతని పుణ్యమెట్టిదో.

ఐదువురాత్మజుల్ పొడమిరన్నల తమ్ములకన్న మిన్నలా
గాదిలి బిడ్డలందఱను గాంగిటఁ జేర్చి సుఖించువారి భా
గ్యోదయ మేమి చెప్ప? నిలుపుండిన సంతుపహుళక్తి సంతతి
శ్రీదయి వారికిన్ సుఖము చేపడదన్నిట ధన్యులీదృశుల్.

ఇందఱిలోన జ్యేష్ఠుండు శ్రీకృష్ణుఁ డాదర మేదురక్రియా
నందిత బాంధవుండు సుజన ప్రశంసనీయ చరిత్రుఁ డద్రి రా
ణ్ణందిని పా[illegible] పరిపూరితాష్ట ది
క్కాందర బం[illegible]ధనాగ్రగణ్యుఁడై.

తమ్ములు ధర్మరాజుగ హి[illegible]లోకము బార ధర్మ త
త్త్వమ్ముగఁ దల్లిదండ్రుల[illegible]మూర్తిగ బావిసుతాదు లాత్మదై
వమ్ముగఁ బండితుల్ కవులు బంధులు చుట్టము లెల్లఁ గల్పవృ
క్షమ్ముగ గన్నయాగ్రణి [illegible]రేఖామణిఁ గొల్తురిమ్ములన్.

ప్రణుతు లదల్చి [illegible] భట్టకవీంద్రుని నాట్య గ్రంథము
ద్రణకగు విత్త మీఁగి కవిరాజ[illegible]లో వగచ్చటం
గని తన కొంగు నింపుటవిగావె కళాకృతు లిట్టిదాన కం
కణకరముల్ శతాయువులుగా మనుఁగాత మిహాంధ్రమండలిన్.

కూరిమి కన్నులన్ గుదురుకొన్నది శాశ్వతభాగ్యరేఖ వ్యా
పారమునందుఁ బట్టినది పైఁడియు ముట్టినదెల్ల ముత్యమై
తీరిన దీ మహాదశ విధిజ్ఞు లెఱుంగుదు రేమొ ? మాకుఁగా
దా రవి చంద్ర తారక మనంత శుభప్రతిపాదు లీవిధుల్.

మాటలో బరువెంతో మాధుర్య మంతయూ
తూఁకమ్ము నెనరులోఁ దొంగిచూచు
కనువిప్పులో మాల్మికన్న నిబ్బడి కూర్మి
ఆర్ద్రమానసమునం దవఘళించు

ఆత్మపరీక్షకే నాజ్ఞ చొప్పడదట్టు
లైనఁ గార్కశ్య మావంత లేదు
చేసి చేయించుటా చేయునేర్చినవిద్య
లనయమ్ము కానవాహినుల నీదు

ఇన్ని సుగుణగణములు తెల్పెనంటురా ?
జన్మవాసనావశాత నెఱంగఁ
నను పెగాడు విషయాసక్తిని పొత్తుననిల్చి
విన్నఁ గన్నఁ దేల విషయమొల్ల.

ఉబ్బెత్తు చెక్కిళ్ళ నుల్లసిల్లెడునవ్వు
దంతకాంతికిఁ గాల తరఁగలగును
చెవులంటి [illegible] రేక
ఉమరు కన్నుబొమలకు [illegible]
వెడఁద ఱొమ్మున వెరుగక ప్రేలుబాహులు
నిడుద జానువులకుఁ బ్రోదవులగును
సిరులు చిందెడు లేఁత మొలకనగు చామనచాయ
నెమ్మేని కొసపరి సేఁతలగును
శైవదీక్షకైన స్వాంతమ్ము రుద్రాక్ష
తిలకలక్ష్మి కళకు నిలయమగును
ఖాది వస్త్ర ధారణాది నై పథ్యమ్ము
స్వీయ దేశభక్తి కాయువగును.

ఈ దృశ్యమంగళ మూర్తికి
ప్రాదుర్భవ దపనేయాభాషా కావ్య
స్వాదు రసాస్వాదనసం
పాదిత నిర్వృతికిఁ బరమపావన మతికిన్ .

కృతికన్యా! పతివైతి వాత్సల్యను రక్తినిష్ఠఁ గైసేయు నీ
కతనన్ శ్రీమదఖండ భారత కళా ఖండమ్ములన్ వీర భా
రత కావ్యప్రథమానకీర్తియని రాగాజాది కావ్య ప్రియుల్
కృతపుణ్యుల్ మతికెక్కునట్టు లతనిన్ గీర్తింతు రార్యోత్తముల్

ఓ కన్యాగ్రణీ! సక
లాగమములు వొందలుదనుక నస్మత్కావ్య
శ్రీ గరిమంబున భాషా
యోగికి నీకిష్టసిద్ధు లొదవున్ నిధులై.

ఆభాషణములు

వీరవరులఁ గన్న విశ్వంభరాదేవి
ఘూర్ణమాన గర్భగోళ మందు
విప్లవాగ్ని రగిలి విశ్వమ్ము భస్మమై
శాంతికిరణలహరి జాలువాఱు.

ద్వాదశ శతాబ్ద యుద్ధగాథలు మథింప
బయలుపడ్డ ప్రతాపాగ్ని భస్మమయ్యెఁ
బల్లెనాఁ డస్మ దంధ్ర ప్రపంచమునకుఁ
బౌరుషజ్యోతి యని పేరు వడిన దపుడు.

నే నిటువంటి వీర ధరణిన్ జనియించిన వాఁడఁ గాన మ
న్మానస రాజ హంస మసమాన తదీయ కథా సుధానదిన్
స్నానము లాడు, నే సుకృత జన్మ ఫలమ్మున కగ్గ మైతినో
గాని, తదీయ దృశ్యములు కన్నులఁ గట్టు యథాతథమ్ముగన్.

చిన్నతనంబునన్ జికిలి చేసిన చిత్తమె యొకప్పు డేకలల్
గన్నదొ చెప్పఁజాల! గుణకారము నాఁడు గురుండు తండ్రితో
నన్న ఫలోక్తు లయ్యె హృదయ ప్రమదమ్మున కైన వేమొ! న
న్నన్నులఁ ద్రావి నీకతనఁ గాఁగలవాఁడ ననున్ మనస్వినై.

అరయిక కేమివచ్చె నపు డయ్యకతమ్మున నుగ్గుఁ బాలతో
నఱిగిన దంధ్రభారత మనంతర మిద్ధకళాపిపాసనైఁ
దిరిగితి దీక్షఁబూని గురుదేవుల చెంగట సంస్కృతాంధ్రముల్
గఱచితిఁ దెల్గు వెల్గులకుఁగా నిలువెల్లను ధారవోసితిన్.

భారత వీరగాథలకుఁ బ్రాణము వోసి మహాకవుల్ కళా
ద్వారము తేర్పరించి రటుపైఁ గవులాసరణిన్ గమించి రా
ధోరణి కైన లౌకికకృతుల్ పఱమాఱపు వస్తుగౌరవ
మ్మారయ కల్లిబల్లి కృతు లల్లినచోఁ బడిమాఱు టబ్రమే.

ఏ నిటు లంటినా? నలవ దెవ్వెఱుంగని కట్టి దింత కీ
బానిస జీవనమ్ము లోకపాటివె? మాటికి మూఁగగానమున్
బోని కవిత్వతత్త్వములఁ బోదు మదృష్టపురాణగాథ లె
న్నైన రచింతు మాత్మకథ లన్న యుచింప వదేమిచోద్యమో!

జాతి చరిత్ర లారయు ప్రజాపరిషత్తుల కాంగ్ల సాహితీ
జ్యోతులు దారి సూపిన నయోమయగాథలఁ ద్రవ్విపోసి రా
వ్రాఁతలు హేతుబద్ధములు వాస్తవికమ్ములుగా గణించి వి
ఖ్యాత కవుల్ రచించిన మహాకృతులాంధ్రుల కింతయొప్పునే?

కవి సరికట్టి మా ప్రజకోఁగాఁ గృతు లల్లు మభూతకల్పన
మ్మెవరికిఁ గాను షిమ్మైన రిద్ధి నిజమ్మె కళావిభూతి లే
కవసర సంభవమ్ములు తమంతటఁ దామ నశించుఁగాన స
త్కృతులు సమన్వయింత్రు ప్రకృతస్థితు లాదిమ బోధనమ్ములన్.

కవి కుల మెచ్చు లొమ్ములకుఁ గా దొక రేపునఁ ద్రావువారికీ
రవ రవ లేల? జాతి వివరమ్ము లొడమ్ముల నేర్పరించి స
త్కవి నుతికిన్ వృథా కుకవి గర్హణకున్ దలకొందు రింతకున్
జవగల కబ్బముల్ బ్రదుకఁ జెప్పెడి వేమితరప్రమేయముల్.

తొల్లి సడల్ప కిప్పటి విధుల్ నిరసింపక ప్రాఁత క్రొత్తలం
దుల్లము సేర్చి జేరికవితోచితమార్గములన్ గమించు మా
కొల్లని జేమి కష్టం? వివిధోజ్జ్వలకావ్యకథార్థయుక్తులం
దల్లరి పాలుగాని కవితాసవ మానెద మెల్ల వేళలన్.

లెక్కకెక్కైన నన్నయ బలెన్ సముదంచిత సంస్కృతమ్మునన్
దిక్కనమోలె నింపోయి తెల్గునఁ బల్కుట దెప్పరమ్మె దొ
క్కొక్కరిసొమ్ము వారికృతు లూఁకొని వాకొని తెల్గువారలు
క్కెక్కిరి తత్పదమ్ములు భజింపని యాంధ్రకవీంద్రులుందురే?

ఇట్టి విశ్వకవుల నేఁ బ్రొద్దు కొండాడి
తత్త్వవిత్వ సంప్రదాయ మరసి
ఆంధ్ర వీర భారతార్థావగాహినై
ప్రకృత విషయమున కుపక్రమింతు.

పల్లెనాటి కథలపై భ్రాంతి వొడరిన
వ్యక్తు లానుపూర్వి కాన సేతు
రున్న చూపు దవిలి విన్నంత కన్నంత
విశ్వసించినంత విశదపఱుతు .

మున్ను మధ్యరాష్ట్రముల వన్నె కెక్కిన
జంభనా పురమ్ము జబలపూరు
తత్ప్రశస్తి కన్నఁ దలకట్టుగా నున్న
నాగలాపురమ్ము నాగపూరు .

ఇద్ధకీర్తికైన యిప్పట్టణద్వయీ
మధ్య భూమి చేదిమండలమ్ము
పావనాంబు కలిత రేవాభివర్ధిత
సస్య సంపదాఢ్య జనపదమ్ము .

ఈ సరిహద్దు లొక్కతమ యేల్బడిక్రిందికిఁ దెచ్చి, హైహాయుల్
వాసి గడించి రందు రనవద్యము తచ్చరిత మొక్కింత క
న్నాసిన దింతకెంత పడిమాఱినఁ దత్కృతసాహసిక్యముల్
వేసిన వేయి రూపు లయి వెల్గిన వాదిమ చేది భూములన్

వీర కలచురి రాజుల న్పేరు వడసి
రతి రథుం డందుఁ గార్తవీర్యార్జునుండు
తత్కథలు నర్మదాసముద్యత్తరంగ
ఘుంఘుమధ్వాన నిభృత దిగ్గోళకములు .

ఈ పురాణ ప్రసిద్ధప్రతాప మహిమ
గప్పు మన్నది హారిదష్టకమున యందు
ఇతని కేశవతరమువాఁ డిందునందుఁ
జారుతరకీర్తి సుందర చక్రవర్తి .

గజ ఘటాఖేట ఖేలనోత్కట కఠోర
హుంక్రియాపూర్వ దృఢ ధనుష్టంక్రియా ప్ర
బుద్ధ దిఙ్నాగుఁ డీ రాజపుంగవుండు
కాఁపురమ్ముండుఁ బాల మాచాపురమున .

ఇతఁడు షడ్గుణ విషయైక చతురుఁడైన
నధికృతులు నుపధాశుద్ధు లగుటఁ జేసి
మూఁడు పూ లాఱుకాయలై నాఁ డెసంగెఁ
జేది దేశము జిఱ్ఱునఁ జీఁదకుండ .

ప్రబల రాజ్య కార్యభారమ్మునకుఁ దోడు
వార్ధకమ్ము బలిసి వాంఛ లెడసి
తన కుమారమన్మథునకుఁ బట్టము గట్టి
భోగ ముడిగి రాజయోగి యయ్యె .

జనకు నాజ్ఞ మీఱి కనుగు రాజాగ్రణి
ధర్మదండ మెపుడు తాల్చినాఁడో ?
నాఁట గోలె శత్రుఘాటి ప్రారంభమై
ముమ్మరమగు విప్లవమ్ము దొడరె .

అందు మహమ్మదీయ నృపు లాహవద్రోహులై సమస్త ది
క్కందరముల్ వగిల్పి రరికట్టు సమర్థులు లేమిఁ జేది రా
జ్యేందిర కై వసమ్మయిన దీకతనన్ విగత ప్రతాపుఁడై
సుందరరాజ నందనుఁడు జోబిఘలం బచరించె వారికిన్.

అది సుత రాచబిడ్డ పువు లమ్మిన యూరన కట్టె లమ్మ లే
కెదఁ దపియించి తుట్టతుద కెందయినన్ దలఁ దాఁచు కొంటకై
కదలె ననంత భోగము లఖండ విభుత్వ మవక్రవిక్రమ
మ్మది యిది యేల ? మానధన మంత వృథా దురదృష్టజీవికిన్.

తృణ కాష్ఠ జల సమృద్ధిగఁ
దోనఁకెడు జనపదము లరయ దోష్ఠన సచివా
గ్రణి ముందుఁ బయన మయ్యెను
దన కించిన చటుల భట కదంబము తోడర్.

హృదయ వ్యథతో రిపుజన
కథతో రేవగ లనేకఖండములు నదీ
నదములు క్రమించి సాక్షాత్
త్రిదివమ్మును బోని తెల్గు దేశము సొచ్చెర్.

వినరుగా, నాఁడు చాళుక్య విజయలక్ష్మి
ఆంధ్ర భూములఁ దాండవ మ్మాడె నందు
రప్పటికె పల్లవాధిపత్యమ్ము సడలి
కొన్ని సామంత కూటముల్ కుములు కొనియె.

చోళ రాజన్యు లందఱి జోదు లయ్యుఁ
గడకుఁ జాళుక్యులకు సరిగాఁ బ్రభు లైరి
అయినఁ దద్బాహు శౌర్య ధైర్యాపణముల
విమతు లభయాంక ముద్రలు విలుచు కొనిరి.

మత్స్య మధ్యఁ దొడసు మత యుద్ధములలోన
చేయి గలిపి శాక్యసింహు లైరి
వారి బౌద్ధధర్మ వైశిష్ట్యమునఁ జేసి
కలఁత లెసఁగె నంధ్ర ఖండ మందు.

వేద జడులు గోలవెట్టిన వెలనాటి
ధరణిపాలుఁ డింత తలఁక లేదు
ప్రభువు ప్రాపు వడసి బౌద్ధ సన్యాసులు
తెనుఁగు దేశ మెలమి కొనిరి మనిరి.



వీరభారతము

అలుగురాజు



“ కడచి పోయిన పలనాటి గాథ లెల్లఁ
ద్రవ్వి తల కెత్తుకొన్న దాంధ్రప్రపంచ
మీ దురంత స్మృతికి గుఁడె లెరవు దెచ్చి
కవులు కథకులు వర్ణింతు రవిరతమ్ము. ”



అలుగురాజు

ప్రథమ ఖండము

బౌద్ధ గురుఁ డమరావతీ పట్టణమున
విడిసె నను వార్త వృషభశర్మ విన్నదాది
పట్టుమని కూడు నీళ్లని ముట్టుకొనక
వాడ వాడలు డీకొల్పి నాఁడు గాని —

ఫలమొనగూడకుగ్రుఁడయి బౌద్ధగురున్ దెగటార్చునూహలన్
గలఁగుచు జైత్యవాటి కెడగా నడు గావఁడగా నెకాయెకిన్
వెలలెఁ దదర్థ మల్లువృథివీపతి మంత్రి కృపాణపాణియై
నిలిచెఁ బురోపకంఠధరణిన్ బృషభశర్మ వినిర్ణయమ్మునన్

ఆ నడికిరేయి కృష్ణాతటాంచలమునఁ
ద్రుళ్లిపడి క్రేళ్లుఱుకు మనుబల్లెఁ దగిలి
పాఱు తెంచెడు మొకముపైఁ దారసిల్లు
నగ్నదృశ్యమ్ము పొడకాంచి నాఁడతండు.

పిడుగు పిడుగు దాఁకు వడువునఁ బెటపెట
లాడిపోయె దొమ్మ లూడిపోయె
తేల మొగము గాదు నోట మాటున్నదా ?
ఆతఁ డపరకాలుఁ డైన నేమి ?

చూపులు కోపతాపమున జొత్తిలినన్ హృదయమ్ము మాత్రమూఁ పూఁపున కాఁగిపోవు నటు లుండెఁద దద్భుత దృశ్య మింతలో దాపయి నట్లు కట్టెదుటఁ దాండవ మాడిన యట్లమాంతమున్ మూఁపునప్రాలినట్లుబలు మోమయిమ్రాస్పడికాన్పుచున్నెడన్.

జెప్పైన మ్రోసె బాణము "హా" యని కెవ్వన కేక విన్పడెన్ సన్వడిమున్నుగా మెఱుఁగుచాడ్పున నొండొకవ్యక్తి బాఁకునన్ గ్రుచ్చిన తోడనే మొకము గుండెలు వ్రేవులు నొక్కరేవునన్ గుచ్చయి ఘూమతిల్లఁ బడెఁ గోండ్రనిగాండ్రనియార్చి పేర్చుచున్.

అందొకఁ డాముపెద్దపులిదంసతలమ్మున నెద్దిపట్టి మున్ ముందడుగైన తోడః తనుం దడవాఁగి మఱొక్కరుండు నా బొందిని ప్రాణముండఁ గొనిపోయెదవే యనఁ దారసిల్లి పె న్నందుల వోలె నిర్వురు పెనంగఁ దొడంగిరి కమ్ముదమ్ముగన్.

దొడ్డనాగ్రణి పృథుశర్మ త్రోవ లరసి
పెద్ద పెట్టున మూల్గు విన్పించు దెసకుఁ
బఱచి యొక్కింతసే పొదుగఱచి నిలిచి
అప్రయత్నమ్ముగా తెప్ప లప్పళించి.

ఆ పెంబోతుల దెస నీ
బాపని దెస నరక సూచి బ్రాహ్మణహత్యా
పాపమ్మనఁ బోయిరి దు
ర్వ్యాపారులు వీరి పీఁచ మణఁతు నఁటంచున్.

ఎత్తిన కత్తి దింపఁ డొకఁడే పరుగొక్కఁడె వ్రేటుకొంకులున్
గత్తెరవాటు ద్రెస్సివిఱుగంబడిరమ్మొనగాం డ్రమాత్యుఁడున్
గుత్తుక లంట నొక్కిన డిగఁల్పడి దీల్పడి మ్రొక్కినారతం
డెత్తునఁ గొన్న నేమి ? తుద కీడిగలంబడి రిర్వు రుర్వరన్

అంజ మెడపట్టు త్రోడన
అంజలి గుంజలిగ నీడ్చి చప్పట్టున వా
రిం జంపు టొప్ప దనుకొని
అంజాయించుచు నమాత్యుఁ డవసర మడుగన్.

కనలుచు మంత్రరుద్ధభుజగమ్మొకఁ డూర్చు సెగల్ వెలార్చ్చ ద
ప్పనిసరియై మఱొక్కరుఁ డబద్ధము లాడె నిఁకంతకంత కె
ట్లును దెగకున్న జుంజురుముడుల్ పెనవైచి నృపాలదత్తముల్
సునిశితఖడ్గముల్ బిరుదుసూడిగముల్ విడిచెన్ క్షణంబునన్.

పోయిన పోకకున్ నుదురుపుచ్చిన కోల్పులు లాదురాత్మ్మ ల
త్యాయతఘాలముల్ వయితు రౌదల లార్తురు ప్రాణముల్ తృణ
ప్రాయముగాఁ దలంతు రెటువంటిమహామహులైన దైనమున్
ద్రోయఁగ లేరు కాలగతితోన భ్రమింపవలెన్ గ్రమమ్ముగన్.

ఆ పులిగోళ్లు లాతోఁడవు లాని శితాయుధముల్ గ్రహించి యా
వైపు తరలెత్తి చూడఁ గనివారణ భూసురుఁ డున్న చోటికా
కోపనుఁ జేరి నటిత ముకుఁ గ్రోవుల నెత్తురు చిందు బాఁపడ
య్యాపదనుండి తేచె నుదయానిలఖేలన చాలనమ్ములన్ .

నాయఁడు వాని దీనవదనంబు గనుంగొని పూర్వపుణ్య మే
దో యిప్పు డడ్డపడ్డ దయ యెవ్వో ? క్షణ మేమరకుండు మెంతలోఁ
గాయము గాయమయ్యె వడిగల్లుకొఁబోఁ బిడిగల్లు పడ్డటుల్
సాయము సేయువారలకె సంభవిలుఁగా గద కష్టనష్టముల్ .

నో రాఱెనా ? వగర్తువు
నీరము వలెనా ? యటంచు నేరుగఁ గృష్ణా
వారిం బుడిసిటఁ దెచ్చిన
వారించుచు శర్మ దీనవదనము ద్రిప్పెఁగా .

తోడనే గ్రహించి గొడ్డన వానీర
తరులు దళముకొన్న తీలము సేర్చి
గొంతు గూసుచుండి కొసకొంగు లల్లార్ప
విప్రుఁ డూర్పుగాడ్పు విడిచి పలుకు .

పరమశివా ! నా యీ దు
ర్మరణమునకు వెఱవ నార్యమతరక్షణకై
నరక ద్వారము దెఱచినఁ
జొరఁ బాఱెద వెనుక ముందుఁ జూడ నవైసన్

ఏమి పుణ్యము గట్టుకొన్నారొ? తండ్రు
లివతరించెను పాదలోని కీర్తనారు
బౌద్ధు లజ్ఞానమున స్పృశింపరు గదన్న!
అయిన నీ దేహ మింకఁ గృష్ణార్పణమ్మె.

బౌద్ధన సచివాగ్రణులా
జ్ఞగమున మిడుత పోఁ సాగెం దమకే
రద్దన్నను శివనందుల
గద్దకు బలిదీతు రింకన్నను గలదే?

అవు నవు నటంచు బౌద్ధనాయకుండు పలికి
కర్జ మెఱుఁగింపఁ దన చెవి గఱచి నంతఁ
బౌరపడిలివన్న తుద కింత పుట్టునంచుఁ
నేర నని శరతన్నుఁ దా దూఱుకొంచు.

ఔరా నెత్తురు చిం బోనడంతు రయ్యా! కార్యభంగంబు సే
కూరెన్ బౌద్ధగండె గాదు మఱి తక్కుంగల్లు భిక్షార్థు లూ
రూరుం బట్టెడ నీ మీఁద మన ముద్యోగించి లాభంబు లే
దీ శేయంతయ దీఱిపోయెడిది గాదే లిప్తమాత్రంబునన్.

ఉనయన్న దఖండయూపనిర్మథనశ్రీ
కోదండ విజయధ్వజోత్సవంబు
సగనున్నది ధర్మసంస్థాపనాచార్య
శ్రీపాదకర శిరచ్ఛేదనంబు

చెలరేఁగ నున్న దాస్తిక మతవ్యాపార
విధ్వంసక ప్రజా విప్లవంబు
మలఁగి పోనున్నది మన్వంతరస్థాయి
దివ్యర్షి కీర్తి ప్రదీపకళిక

శివ శివా! ముంచుకొని వచ్చె భువన మెల్ల
వచ్చెడి ప్రవాహ మాఁకట్టు వారు లేరు
పుడమి పతులకె తుదకీ దుర్బుద్ధి పుట్టెఁ
బ్రజల నని మాత్ర మేమి లాభంబు కద్దు.

ఇది మతోన్మాద మనవుడా వెట్లు సైతు
విట్టి సాంకర్యమునకు? నం దేమి కలదు?
వర్ధమాన మత మొక్క వల్లఁడు
బౌద్ధ మత మంతకన్న నిష్ప్రచారంబు.

మొగముంద్రిప్పెదు తెప్పలార్చెదు ప్రపంచమూర్ధాత్ములై గోష్ఠిదాఁ
టుగ రాజానుమతిం దెగించి రిది విద్ధూరవర్ష్మాగాఁ దోఁపఁ బో
దుగ దే? మాదృశులన్నఁ బల్చదనమా? దుష్కీర్తిపోయింతురా?
పగసాధింతుర? పంతగింతుర? వృథాబాధింతురా? భూధవుల్.

అని కటకటం బడం దన
కను గొలుకులఁ జింతనిప్పు కలు గ్రాలినఁ గ్రో
డ్డన కలువో నిమురుచు సాం
త్వనముల నూరార్చి తెల్లవాఱెన్ సఖుఁడా.

రేవుబడి జవ్వా జవ్వాను
కావడి చప్పుడులు పడఁతుకల పరవడులున్
గోవాళ్ళ పరిహాసనములు
శ్రోవకు విందయ్యెఁ జెవుల త్రుప్పుం దులిచెన్.

పొన పొనగఁ బర్వ తేరాండ పొడలు కొన్ని
నీటి ప్రబ్బలి పొడఁ దూటి నేత్రు గంట్ల
నెఱ్ఱడా లాలికించిన ాపు చెడెద
విచటు వాయుకు ్రయోభివృద్ధి మనకు.

అడుగ మఱాచితి ాి రస్మ దర్థమేని
వేఁట నెపమున ం స్మేయు శేటి కయ్య!
నస్నదర ్రపేదా దన్నఁ జేసన్న చేసి
తెలియు దని ర్మ నిస్పృహా మొలయఁ బలికె.

అంత నిరుఁ కంతికాయఃతనము సేరి
రందుఁ ఢ!గె భూసురాగ్రసరుఁడు
అచటి ాపు డిగ్గి సచివాగ్రగణ్యుండు
త్రైరిక విధానఁ దీర్థమాడి.

ఆం॥ కుజ్జ్వల నీలహార వల్లరియైన
కృష్ణామతల్లికిఁ గేలుమోడ్చి
ఖిలాంధ్ర సంతతి కభ్యర్చితుండైన
అమరలింగస్వామి నధిభజించి

భారత పుణ్య తపఃఫలమ్మగు శాక్య
ముని సిస్తులస్తూపమునకు మ్రొక్కి
సూత్రశిల్పికి సత్యశోడిండిమంబైన
శారదాపీఠమ్ము సంస్తుతించి
తన మనః పరికల్పిత దైవతముల
నూహ సేసి తదంతరజ్యోతు లరసి
నిమిషమాత్ర నిమీలిత నేత్రుఁ డగుచు
మానవ ప్రవృత్తి నంతయో మఱచె నతఁడు.

తన్నెవఁడో ఖడ్గ ధారాగ్రలమ్మున
నడఁచిన యట్లని లల్లుకొనుచు
తన నేత్రు బౌద్ధభూత మొగ్గను పడఁబీల్చి
విడిచిన ట్లాత్మ భావి[illegible] కొనుచు
తన మతోన్మాద వేదన కన్య[illegible]రో
ఉల్లస మాడి నట్లులికి పడుచు
తన విచిత్ర ప్రవర్తన కాంధ్ర చరిత్ర
దూయఁ బట్టిన యట్లు దూపఁ[illegible]చు
తన మనోభావముల కనుగుణము లైన
కటికి చీఁకటి తెరలలోఁ గను మొగిడ్చి
శర్మభావి ప్రణాళికాజపమధూళి
మరగి బాహ్యప్రపంచమే మఱచినాఁడు.

లేయెండకున్ గాడ్పుటూ మేల దిగజారు
నులివెచ్చ మంచు బిందువు లొకింత
కెరలి పాటెను నేటి కెరటాలఁ జెలరేఁగ
కమ్మని మూఁగ గానమ్మొకింత
రేవుపట్టున వగల్ రేకెత్త గుబ్బెతల్
నీళ్లార్చ వచ్చి పోకిళ్లొకింత
తారకాసుర విజేతను మేలుకొల్పెడు
ధ్వజరాజ ఘంటికా ధ్వను లొకింత
మంత్రిపుంగవు చిత్తసమాధి రేఁచె
నమ్మహీసురుఁ డన్నిటి కైనవాఁడు
ఇతఁడు సని లేపినందాఁక వ్రతము చెడఁడు
పట్టుదల కీశ్వరుండైనఁ గట్టుపడఁడె.

ఆ బుగ్గ పుస్తీల కదనమ్ము భావించి
ఒత్తు మీసలు ప్రక్క కొడిసె నొకఁడు
ఎగు భుజమ్ములు తీవి కెంత యొప్పిన వని
మనమునఁ బొలార్చు కొనె నొకండు
పెడఁద బొమ్మను గాడిపడఁ జూచెఁ గాఁబోలుఁ
బం ట్లూటలూరఁగా బ్రమసె నొకతె
కడగంటి సిరి కొడల్ గరుపాటెఁగా నొప్పుఁ
దల మున్కగాఁ గంటఁ ద్రావె నొకతె

ఎవఁ డెవఁడె? క్రొత్త పాలక పొంత గలఁడు!
జీర్ణ దేవాలయమ్ము శేఁ చేసినాఁడు
ఇప్పు డూరూరు గాపు మీా కెందు కనెడు
రేవు గుసగుసలం జెప్పఁగా వరెంబె.

దీపాల దిన్నె కించుకె
దాపున నొక రిద్ద రీ కథలె ప్రస్వాదు రా
చూపులు జుట్టిన ప్రేగులు
నా పురుషుని వెంటఁ దవిలె నపవీయమ్ములై.

అలుగురాజు

ద్వితీయ ఖండము

నాఁటి పులికేశిఁ జగాంధ్ర పన్నాగములకు
నిముస మమరావతిని నిల్వ నీడలేక
తుదకుఁ బృథుశర్మ బౌద్ధసత్త్వోఁడుఁ గూడి
పాల మాచాపురమునకుఁ బయన మయ్యె.

వీరల నమ్మి పంచెఁ బృథివీపతి బౌద్ధున కంగరక్షుగా
వారు ధనప్రలుబ్ధు లయి బ్రాహ్మణమాయకులోఁగి బౌద్ధునిన్
ఘోరవధం బొనర్చుటకుఁ గొంకరు దైవము తప్పఁజూచినన్
మేరువు పూరి పూరి యౌటె మేరువుగాఁ బడిమాఱకుండునే ?

ఆతనిఁ జంపఁ బంచి దురితాత్ముఁడు శర్మ తదీయహేతి సం
ఘాత నికృత్త బాహుఁడయి గడ్డకుఁ బుట్టెడు నీరుద్రావుచున్
ఘోరవనంబులం గడచి కొండలు దాటి నదుల్ తరించి పే
రూరు త్యజించి పోఁడె పనుగున్నను మిన్నులువడ్డ చోటికిన్.

ఆ నరరూప రాక్షసుల కైనను నేమొరిగెన్ దదీయపా
పానల దగ్ధులైనటులఁ బ్రాణము దక్కి నికృష్ట వృత్తికిన్
లోనయి రెంతలేసి పనులున్ ధనలౌల్యమునం బొనర్తు రీ
బానిస జాతి మాత్రులకుఁ బాపము పండక పో వొకప్పుడున్.

ఆదియటులుండె భూమిసురు లందఱు బౌద్ధజయంతినాఁడొడల్
చెదరిన జెఱ్ఱులై సభలుసేసిరి గద్దెల హుంకరించి ర
ప్పదనున బౌద్ధు లె దుఁగనుపట్టినఁ దాటొలిపించి రై రి పో
బిదఱకమండలు ప్రముఖభిక్షుక సాధనముల్ హరింతురా ?

బోడవంటి గడ్డిబొమ్మల సృష్టించి
కావి చుట్టి బూది కలయ నలఁది
వలసినట్టు వాడవాడ లూరేగించి
స్వగత దహనకర్మ జరిపినారు.

కావికాటు లంటఁ గాలి తపించిరి
ముండనములు పగిలి మొత్తుకొనిరి
వలుఁద డొప్పకప్పెరలు వోయి వగచిరి
భిక్షుకులు నితాంత భీతి గదిరి.

వీరి దౌష్ట్యములకు వెఱచి బౌద్ధగురుండు
చందవోలున కనుచరులఁ బంచె
వారు ప్రభునియాజ్ఞ వడసి వచ్చి యధేచ్ఛ
దుండగములు సేయఁ దొడఁగి రిచట.

ఒకనాఁడుదయసంధ్య నుర్వీసురుఁ డొకండు
భిక్షుకుఁ డొకరుండు పెద్దతడవు
ఆలయప్రాంత తోయాధారమునఁ గ్రుంకి
నీ వెంతయను భేదభావ మెనసి
మొత్తులాడఁ దొడంగి రత్తరి వారాఁగి
వాదు సెప్పిన దుర్వివాగుఁడగుచు
పాఱుఁ డూరక దూఱఁ బట్టుచున్న నదల్చి
భిక్షుకుఁ డాతని పేరువాడి
నీ వనిన మాడ్కి బౌద్ధమ్ము నిలువ దనుము
స్వామి! మీప్రస్తుతాద్వైత మేమిటయ్య!
ప్రాజ్ఞు లద్దానిఁ బ్రచ్ఛన్న బౌద్ధమండ్రు
నోరి చేటేల? తగ వేది దూఱవలదు.

బౌద్ధమత మొక వేళఁ గీడ్పడునుగాక
చెక్కుచెదరదు తద్ధర్మ మొక్కనాఁటి
కెందఱున్నాగు మతకర్త లెందు నేని
ఇట్టి మతస్రష్ట నొక్కనిఁ జూపెట్టవయ్య!
వైదికమతమ్ము పై హింసాప్రవణము గాన
నిమ్ము చెడిన దహింసాత్మకమ్ములైన
* శైవవైష్ణవముల కుపష్టంభకములు
జైనబౌద్ధములని వేరె చాటనేల!

* కొంద ఱిది విపరీతమందురు.

పాఖండ్రు

వైదికమతమ్ము తెగనాడు వారినాల్క
వక్కలయిపోను బౌద్ధుల దరిసెనంబు
పాతకమ్మండ్రు వారి సంభాషణమ్ము
విన్న వ్యక్తికి నరకంబు కన్నఁ గలదె ?

తలఁగు మనలికి దారిమ్ము ములుచ యనెడు
విప్రునకు నల్గి చూనటు విన్నకన్న
దోస మేమన్న భిక్షుకుఁ డీసడించి
వేఁప కాయంత చేదున్న బాపఁ డితఁడు.

బసవఁ డిల్లై మున్ను బౌద్ధుల జైనుల
గాటఁగట్టి నఱుకఁ గత్తిదూసె
నతని ఖడ్గధార కీతని వాగ్ధోరణి
కింగితమ్ము లేదు హితవు లేదు.

ఆన నే దే దెబ్బెట్టూ
వినిపింపు మటంచు వారు వీరొక్కటల మూఁ
గినఁ దప్పఁ గ్రుక్కఁజాలక
వినిపించె నతఁడు శైవ [illegible]ప్రుల గాథల్.

కళ్యాణపుర రక్తగాథఁ దలింప
నాడలు కంపించు మహోద్రేక మొసఁగు
ఈ దురంతస్మృతి కెత్తిన భీతి
నూరు నాఁ డొక్క పెట్టుబ్బాఁ తలూఁగె

నీ పాపకర్మ ఎలా తెలియగలనన్నారె ?
చాళుక్యవంశాబ్ధి జైనాశ్రయుండను
జగదేకమల్లుని సహజన్ముండైన
త్రైలోక్యమల్లుఁ డీ శాస్త్రమూర్తులకును
గుఱియై ప్రభుత్వమ్మె గొల్చుకొన్నాఁడు .
తన యుద్ధమంత్రియు దండనాథుండు
బిజ్జలుఁ డధిపతి పీఠమ్మెక్కించి
సామంతప్రభువుల సాహాయ్య మెనసి
తైలపదేవు సాధ్యత్వమ్మె నడఁచి
కళ్యాణ కటకమ్మె కబళించినాఁడు
బలదేవుఁడను పేరి కులమంత్రి ప్రబలి
సూయాణముల నేల మాఱుకొన్నాఁడు
బసవఁ డితనికైన బంధుకైనాక
మేనల్లుఁ డల్లుఁడై మెప్పించినాఁడు
మామ పిమ్మట ముఖ్యమంత్రియై తాన
మాఱట రాజన్న పేరొందినాఁడు
వీర శైవుండయి వే రూరు లేని
జంగమయ్యల కూళ్లె చదివించినాఁడు
బిజ్జలుం డిది గని పెద్దకాలంబు
చెఱగొన నెట్లో కన్నెఱ్ఱఁ జేసి దండెత్తెఁ
బిమ్మట బద్ధసఖ్యమ్మె పాటించి
రీదుర్వినీతుల కీమతాంతరుల

కెన్నాళ్ళో నిల్వలే దీ సామరస్య
మెవ్వరో జైనుల నేడ్పించిరంచుఁ
ప్రభువు శైవులఁ జిత్రవధ సల్పినట్లు
కల్పించి బసవన్న కాల్ద్రవ్వినాఁడు
ఆనాఁటి శైవ వీరావేశములకు
వీరభద్రునకైన వెన్ను మన్నగును
కాలాంతకునికైనఁ గడికండలగును
హరహరా ? యని శైవు లార్చుచున్నపుడు
భూనభోగ్రమ్ములు బూరటిల్లినవి
కత్తులీటెలు నెత్తు గ్రక్కుచున్నపుడు
నెఱసంజవడుపున నేల జొత్తిల్లెఁ
దెగిన తలల్ మింటి కెగయుచున్నపుడు
పుట్ట చెండ్లసియాడునట్లు చూపట్టెఁ
బఱచునట్టులు నేల కొఱగు దట్టెములు
పెనసి వీథులు పీన్గుపెంటలై పోయె
కండలు, ప్రేవులు, గుండెలు, మెదడు
కరములు, శిరములు, నురములు, నరము
లడుసునఁ ద్రొక్కిన ట్లపరూపులయ్యె
తెగఁబడి యిరువాఁగు లెగఁద్రోలుకొనుచు
నొక్కకొల్కికిఁ దెచ్చి రూరు నద్దెసలు
విడెల్లఁ దొలివేల్పు వెత్తిగిన కరణి
నాబాలగోపాల మడలిపోయినది

మూసిన తలుపులై మొగసాల లెల్లఁ
గలువారాయి లోలోన గ్రక్కతిల్లినవి
ఇంతలో విసరిన శ్లేసు గ్రుంకినది
చిలిపి చీఁకటి కొండల్ చెయ్యిపట్టినది
బసవ జగద్దేవ ప్రముఖు లారేయి
కరదీపికలతో నగరులోన చొచ్చి
పేరెత్తి ముమ్మారు పిలిచి బిజ్జలుని
అఱవఁగా గొంతుగోసి రఁటయ్య పిదపఁ
బెరరేఁగి బసవయ్య బీభత్సగదుర
సివమెక్కి నలుఁగడఁ జెలకట్టనీక
పెన్నంది వడువునఁ బేరెముల్వాతి
పుర మగ్గి బుగ్గయి పోవుగా కనుచుఁ
ప్రళయ తాండవమాడి పడఁదిట్టె నందు
రీ గాథ తడపిన నెల్ల వెంటలను
సాత్త్విక సర్వమ్ము సాక్షాత్కరించు
ఇదె గాదు సబ్బిసాయిర మండలమ్ము
పాలించు కాకతి ప్రోలరాజన్య
నతని పుత్రునిచే నిహతుని గావించి
తన కన్నతండ్రి హత్యాదోష మొడల
జైనమ్ము గాదని శైవ మిష్టించి
రారాజు లౌ దీక్ష లౌ విజృంభణము
లౌ మతోన్మాదమ్ము లలఁతులంబోవు

పాప మాతని నన్న ఫలమేమి చెప్పుఁడ!
ఆ నూతి కా చేఁద కంత వట్టగును
నను నుల్లగుట్టు వాక్యమ్ము లాలించి
పడగ విప్పిన త్రాచుబామయి విప్రుఁ
డానోయి! బౌద్ధసన్యాసు లెందున్నఁ
గల్పనా చతురులు గర్వగంధాఢ్యు
లందు నీ వెంతయు నగ్రేసరుఁడవు
పాషండజాతికిఁ బరదూషణమ్ము
నాత్మభూషణ మన్న దలవాటుగాన
మిముగాదు మాలదైవము దూఱవలయు
వేదాలు తలక్రిందు వెలిఁగించినట్లె
ఉపనిషత్సారాంశ మొలికించినట్లె
అఁతపుట్టఁగ నుపన్యాస మిచ్చితివి
శైవులపై జబ్బచఱచి ప్రేలితివి
పూజ్యపాదుల నెల్ల బోకరించితివి
నెఱసు లెన్నఁగ నిన్ను నీవ పోలెదవు
తప్పున్న నీ పీళ్లు లొప్పుకోవలయుఁ
బాడిదప్పిన పక్షపాతమ్ము వలదు
ములచవై కంఠ నడ్డముగఁ ద్రిప్పఁ జన్న?
వీనుల విందుగా వినవోయి నాప!
బసవన్న ప్రేరణ బ్రాహ్మణుం డొకఁడు
జైనవేషమున బిజ్జలుని వంచించి

విషమిచ్చి నాఁడన్న మిషపెట్టి వాని
సూనుండు హైయయ సోమేశ్వరుండు
బసవని దెగటార్పఁ బరివార మంచి
యిమ్మడి బిజ్జలు నెసకొల్పె నందు
రాతఁ డీతని వెంటనంటి కొన్నాళ్ల
కుళవిగ్రామమున యందొక పాడునూతఁ
ద్రోయించి యాబిలోఁ ద్రొక్కించి రటగ
ఇందలి యాదార్థ్య మెఱుఁగ కన్నావె
కట్టుగాథల మభ్యపెట్టఁ జూచెదవు
పరమతస్థుల దూఱు పాపానఁ బోకు
మనృత మాడిసవాఁడు శునకమై పుట్టు
సత్యమాడినవాఁడు సాధువై పుట్టు
నిహపరమ్ములకుఁ గా దీ బౌద్ధమతము
పాషండ బోధలఁ బడిపోకు మన్న
నౌను గా దనుచర్చ లతిశయిల్లినవి
మెడఁబట్టి గెంటిన నుడుగరే మనుచు
జనులద్భుతంపడి రనుమాన పడిరి.

ఇంత గ్రహించుచుండి రొక రిద్దర దేవనిగా శివాలయ
ప్రాంత కుటీతటీ నికటపాదపశాఖలనుండి చోడభూ
కాంతుని చారు లేకలహాకాండకుఁ గారకులై రిగాన న
శ్రాంతము బౌద్ధ వైదిక ప్రజల బెనఁగింతు రీదేవిధమ్ముగన్.

పరుల కెఱుకపడక తరుశాఖ లందుండి
ద్రొండివిఱుగ ఱాలు రువ్వి రవ్రుసు
ముక్కు మొగము పగిలి చెక్కు మొగములైరి
కంచె కొక్కురుడుగఁ బంచజనులు.

గోఁడగి షాబు విప్రు గోష్పద మధ్యంబు
జెముడు గుబ్బవోలె జేగురించి
గూబ గుయ్యనంగ గురువులు వాఱుచు
గాలిగోపురమ్ము గడచె నతఁడు.

వాయపులిసఁ దిన్న ధా యెద్దుల విధాన
బావిపట్ల నేటి రేవు గట్ల
స్నానమాడు విప్రజాతులఁ బడఁ గ్రుమ్మి
చివ్వకెత్తి కాలు ద్రవ్విరిట్లు.

ధరణి సురల ఫాలతలముల నక్షతల్
కానిపించెనేని కడన నిలిచి
పిలిచి నోళు లడఁచి పెంపుడు పిచుకల
నెగయ విసిచి త్రోతు రిండె దోలఁగ.

అలవడ నేర్పిన వగుటన్
గలవింకము లలికపట్టి కామధ్యములం
గల గంధాక్షతలం దం
దుల భ్రమ నిటలములు ముక్కుడొప్పలఁ బొడుచున్.

ముదుసలు నజ్జయి నెత్తురు
కుడుకలుపడి ఒడలు సేతకుం జాలక వా
రదవదలై విదగొదలై
సదనంబుల నొదిగి రమిత సాధుల వోలెన్.

గంధాక్షతలకేమి గాంగ కర్దమమైనఁ
బట్టించిరే ఫాలభాగములను
స్నాన సంధ్యాద్యనుష్ఠానమ్ములకు నేమి?
కొదుగ కుద్గుషనీయ ముందికికొనిరె
తాళసంస్థితికేమి దర్భాంకురములైనఁ
గీలించిరే బాహుమూలములను
సమధికాధ్యయన ప్రచారమ్ములకు నేమి?
జాతు లాక్యలోకింత చదివినారె?
దొడ్డివాఁకిళ్ల దే పని దూఱితూఱి
దిడ్డికంతలు పట్టక తెఱలి తెఱలి
బొత్తుగా నమరావతీ భూమిసురులు
దంగిపోయిరి మాష్టీల దాష్ట్యములకు.

కేలు మోడ్పని వానిఁ గిగ్గాడి వని దూఱి
కీళ్లూడఁ బొడిచి వ్రొక్కించి రఁటగ
చీఁకటి పనికిఁ బంచెదనని తప్పితి
విదిమేలె యని పురు గేరి రఁటగ

ఇలు ద్రవ్యపెట్టెద నిందని మొఱఁగితి
వేది తెమ్మని బైట కీడ్చి రఁటగ
మతము మార్చెదనని మాటిచ్చి కాన్పింప
వేమందువని గూటమెత్తి రఁటగ
బౌద్ధులం గొల్తువే ధర్మపద మొకింత
చదువుదే బోడవగుదువే జనపదములఁ
బర్యటింతువె ? లేకున్నఁ బ్రాణముండ
దనిరఁటే రాచవస్తాదు లవనిసురుల.

బాఁకుపోటున నెత్రు వడయ వచ్చునుగాని
ప్రేమామృతమ్మింత పిండఁగలమె ?
వాల్లభ్యమున మతవ్యాప్తి చేకుఱుఁగాని
నీతివర్తనమందు నిలుపఁ గలమె ?
యుక్తివాదమున మే లూహింప వలెఁగాని
భగవత్పదార్థమ్ము వడయఁ గలమె ?
ధర్మదీప్తికి నిబంధనము లేర్పడుఁగాని
వర్ణవ్యవస్థ కేర్పఱుపఁ గలమె ?
ప్రాజ్ఞు లగువారె యీ ముష్టిభాగ్యమునకుఁ
గ్రుమ్మకొని చత్తు రనవరతమ్ము వారు
వ్రేలువెట్టిరి పీ రేమొ ? కాలువెట్టి
రిందుఁ దక్కువ దిన్నవా రెవరు చెప్పుఁడు.

పశుమాంస మాహోవ మెసవి త్రేచెడు యజ్ఞ
పురుషుని పండ్లూడఁ బొడిచినారె
ఆస్తిక్యమునకు దవ్వైవపర్యటించెకు
ధర్మదేవత కాళ్లు దఱిగినారె
పనివడి రక్తవాహిని నోలలాడెడు
ఖడ్గశక్తి కిరటుగట్టినారె
తల తోఁక లేని వేదాంత మాదేశించు
శాంతిభద్రుని వెన్ను చఱిచినారె
మతిము మతమన్న నది నామమాత్రమునకె
స్వార్థజంతువు లీ చాయఁ జనవు వినవు
దీనిఁ బోనాడు నేఁటి వైజ్ఞానికుండు
యజ్ఞపశువయ్యె మారణ యంత్రమయ్యె.

మత మనునదెల్ల తెగలకు
హిత మొనగూర్పంగ వలయు నీ క్రియ హింసా
రతిమై నొండొరు రక్త
ప్లుతిఁ దేల్చిన విప్లవమ్ము పుట్టకయున్నె.

ఈ మాత్సర్యము కాలగర్భమునయందేగాదు ముందే కళా
భూముల్ మెట్టునో? పూర్వవీరచరితంబుల్ ద్రవ్వ మా సాహితీ
స్వాముల్ లబ్బసిమొత్తుకొందురో? మతవ్యాపారతంత్రమ్ముగా
నామోదింతురొ? యిట్టివిస్మృతకథాఖ్యానంబుసామాన్యమా!

ఏవో వార్త లెసంగినట్లు పురమం
దేవీథి గాలించినఁ
భావజ్ఞుల్ కనుసన్నలన్ సయిగలన్
భావింతు రీక్రేవ నే
రేవుం డిగ్గెదరంచు భూసుకులు సం
ప్రీతాత్ములై పల్లవుం
ద్రోవల్ సూతురు పాపమూరుపులఁ బు
త్తుర్ రిక్త చిత్తంబులన్.

అలుగురాజు

తృతీయ ఖండము

తనపూర్వార్జిత రాజ్యలక్ష్మి నొక ధూర్తశ్రేణి కల్పించి వె
చ్చని కన్నీళుల వైదొలంగ ననుగుణ్మానాథుఁ డేమంచుఁ జ
చ్చినఁ గీర్తింపరె? హైహయాన్వయయశశ్శ్రీకిట్టిదుష్కీర్తి గూ
ర్చిన తన్నేమని దూయఁబట్టునో? ప్రజాచిత్తమ్ము గుర్తించెనా?

చివర కా సచివాయత్తసిద్ధి బ్రదుకు
పగటివేషముకన్న నిప్పచ్చరమ్మె
ఎత్తివచ్చిన పృథుశర్మ పెత్తనమ్మె
ప్రెగ్గడం దిద్ది తన తృప్తి కగ్గమయ్యె.

నలునాళ్లయ్యెఁ బురంబు వెల్వడి మహీనాథుండమాత్యుండు త
త్కులకాంతాజనతాసమేతముగ దిక్కుల్ దీనమై దూనమై
కలువో నేడ్చిన నప్పుడప్పుడు చమత్కారమ్ముతో రమ్మెఁగాఁ
దెలుఁగుం గాథలఁ దేర్చి శర్మ కడుప్రీతింగొల్వ నుల్లాసియై.

అలుగురాజు వాని కను భూసురాగ్రణీ!
ఏడుదీవులందు నీడు లేక
వెలిఁగినట్టి కార్తవీర్యార్జునుని వంశ
మప్రతిష్ఠకైన దని తపింతు.

ఇంతపాప మెఱుఁగ మీ రేడుజగముల
జంతువైన మా కొకింత లెస్స
ప్రాభవమ్ము దొరఁగ ప్రభు వెందుఁ గొఱగాఁడు
వాని రాజ్య మవల వల్లకాదు.

వినుత రాజ్యమహిమ విడచుట మాకకా
డెంత లేసి వారి కేనిఁ గలదు
చేత వాతఁ గొలిచి జీవచ్ఛవములమై
బ్రదుకు టెంత భంగపాటు చెపుమ!

ఇంతదనుకఁ బాప మొండెకన్నెఱుఁగని
రాణివాస మవసరముల మఱచి
నేల కొంగులనక నిదురించుటకు నొత్తు
రేయిపగలు నొక్కరీతిఁ బుత్తు.

ధర్మదండ మిద్ధ ధాత్రిపాలించుట
కైన మాకు వలసకైన దిపుడు
రాజముద్రతోడ రాజసమ్మానాఁడె
తగులఁబెట్టి వగలఁ బొగులనేల!

చేదిరాజ్యలక్ష్మి చిత్తమ్ముతోపాటు
దిగ్వితాన మెల్ల దిగులుగూరె
రేక మోవకడరు రేవాతరంగిణీ
దుఃఖగాన మొకఁడె తోడుమాకు.

ఇన్నిపాసి హృదయ మెరియని దైనను
తన్నదీమతల్లి దర్శనంబు
స్పర్శనంబు దక్కె చనవొల్ల దింతకా
సిద్ధతటిని మాకు వృద్ధగంగ.

హైహయసింహాసంహానను లధిష్ఠించు
కృతకాద్రులం దల్ల క్రిందొనర్చి
మధుమాసదివస సమ్మద కథాదులకైన
యుపవనవాటిక లుత్తరించి
సమదమల్ల గజేంద్ర సంరంభములకైన
ఖురళికాగారముల్ కూలఁద్రోసి
ముద్రొప్పద్దు శుద్ధాంతములు చల్లులాడెడు
జలకేళి సరసులఁ గలచియాడి

గుప్తభండారములఁ గొల్లగొట్టి శత్రు
లూచకోఁతకుఁ దలపడుచున్న వేళఁ
బ్రాణములతోడుతఁ బైటఁబడితి మిట్టి
ఘోర మెదఁగూరి కంటికిఁ గూర్కురాదు.

పృథుశర్మ

అది యట్టిద రాజేంద్రా!
హృదయము పదిలించుకొనుఁ డదేపని వగవన్
మదిచెడు నొండొకఁడైనన్
మొకటికి మోసంబు గదిరి ముప్పుఘటిల్లున్.

వెరవరి శత్రుకృతమ్మగు
పరిభవము సహించి వీలుపడినన్ దొడరున్
తఱి దప్పి తగిలినన్ మన
మెరియఁగఁ బొగిలినను సమస్త మెడలున్ సడలున్.

మన నొసటఁ బ్రొద్దుపొడిచెనె
జననాథా! విపులరాజ్య చక్రభ్రమణం
బునఁ దల్లక్రిందులై కడ
చనిరి విశాంపతులు వారి చరితము లసదే!

చదురుల కింపనివైనన్
మదిగుదురుట కిట్టి వల్లమాలిన నీతుల్
చదివెద మెన్నో విధులన్
బది కొక్కఁడు సైత 'మొంటఁ'బట్టునె తుదకున్.

భావజ్ఞులు కార్యము నెడఁ
ద్రోవకుఁ డెదనమ్మి కొలుచు దొడ్డనప్రభృతుల్
మీ వాల్లభ్యము నిలుపం
గావలఁతులు వారినమ్మికకు వలదుడుగన్.

దారసుతాదులతో ఘో
రారణ్యము లనక దుర్భరాపదలన కీ
వీరాగ్రగణ్యుఁ డెంతో
కూరిమి దైవాఱ మిమ్ము గొలిచి తిరుగఁడే.

తేపో మాపో త్రిలింగ
క్ష్మాపతులై శత్రుజలధి గడచెద రాపైఁ
జే పడదె చేదివిషయ
మ్మాపద లిలుగట్టుకొనవఁటన్న నృపుండున్.

అడుగు మోపఁగ రూపుచెడి వల్లకాడైన
శిథిలభూముల కాస చేతుమయ్య
విన్ననై శ్రీదేవి కన్నీరు నించిన
శుద్ధాంతములవంకఁ జూతుమయ్య!
గురువులు వాఱి నెత్తురు వాఁకలాడిన
శృంగాటకములఁ జరింతుమయ్య!
పొలిమేర లొత్తి శత్రులు కత్తిగడిగిన
రేవాంబువుల దోయిలింతుమయ్య!
చేదిరాజధాని కీ దురదృష్టుల
కెపుడొ ఋణము దీఱె నింకమీఁదఁ
బణతపడినఁగాని పాలమాచాపురి
కడుగుపెట్ట మిది యథార్థమయ్య!

నీ వనినట్టు లీతఁడొక నీతికి నిల్చి నిరంతరమ్ము మా
సేవకుఁ జిత్తమమ్మి కొలిచెన్ గతవృత్తము విస్మరింప కా
భావజరూపులన్ సుతులఁ బావనశీలను భార్య నీ క్రియన్
భూవరుకో సమై గహనభూములఁ ద్రిప్పు నమాత్యులుందురే!

కాళులుపొక్కి బిడ్డ లొరగాలిడి తండ్రిసమక్షమందుఁ గ
న్నీళులు గార్చుచున్నపుడు నేలఁబరుండి భృశార్తిఁబొక్కు ని
ల్లాలువగర్చుచున్నపుడు లక్ష్యముసేయఁడు మన్నిమిత్తమై
వేళకుఁగూడు నీళ్లనఁడు వేసరఁడీదెసఁ గూర్మి యెట్టిదో?

అన్నిటికన్న మా హృదయ మత్యధికంబుగ దుఃఖ దూనమా
చున్న దదేటి కందువా? సముజ్జ్వలదంధ్రచరిత్రలందు మా
విన్నదనంబులన్ గృతకవేషములన్ విలిఖించి ముందు మా
పిన్నలఁ బెద్దలన్ బయటఁబెట్టక పోరనిపించుఁ బుణ్యుఁడా!

తాతలు తండ్రు లీకరణిఁ దాల్చిరఁటయ్య తమాలనీల భ
ల్లాతకి తైలవస్త్రము లలాబుశలాటువులన్ వహించిరే
లాతములన్ ధరించిరె? దళాఢులవోలెఁ జరించిరే యప
ఖ్యాతికి దుర్వ్యనీతి కిపుడైతిమనన్ బృథుశర్మ నర్మిలిన్.

ఏటుపాటు తప్పదే యెండ కాగొడు
గెట్టి ఘటకుఁడైనఁ బట్టవలయుఁ
తాత లండలములఁ దల క్రిందు లైరని
మనుమ లేన్గునెక్కి మడియువారె?

మన పురాణవీరు లనుపమ తేజులు
మాయలొడ్డి విక్రమముల నడ్డి
ఆత్మరాజ్యభోగ మనుభవించు టెఱింగి
అప్రతిష్ఠ కగుదుమందు రనఘ !

ఖడ్గధారచేతఁ గౌటిల్యనీతిచేఁ
నేల నాల్గుచెఱఁగు లేలఁగలరు
శాంతిముద్రచేత సౌజన్యవృత్తిచే
నెల్లిదముల బిచ్చమెత్తఁ గలరు.

ఆత్మరక్షణమున కాయుధజీవన
మ్మన్య సంగ్రహమున కాదరమ్మె
కార్యసాధకునకుఁ గౌటిల్యతంత్రంబు
సౌఖ్యజీవి కెపుడు శాంతివలయు.

కావున శాంతిదూతలయి కాననభూముల సంచరింతురో ?
కేవలమాత్మరక్షణకుఁ గృత్రిమసాధనముల్ వహింతురో ?
దైవము దైవమంచు మొగదప్పుదురో ? తెగి విక్రమింతురో ?
భూవర ! నిర్ణయించుకొని పోఁదగు నీ పితలాట మేలొకో !

లేదా మమ్మెదనమ్మి వైదొలఁగు డేలీలన్ సమర్థింతుమో ?
ఖేదమ్మెందుల కబ్బులేదు చెడఁద్రాఁగెన్ బ్రహ్మతేజంబు మా
పైఁదార్కొన్న రిపుప్రపంచమున కుత్పాతమ్మెవాటిల్లు మీ
భూదేవాంఘ్రి సమర్చనాభిరతికిన్ బూర్ణాయురభ్యున్నతుల్.

సంతోషమ్ముగ్రనసాగుఁ డంధ్రధరణీ సామ్రాజ్య మీ గోట సా
ధింతున్ జేదిధరాధిపత్యమునకై దిగ్వైధులన్ ధక్కరవే
యింతున్ వైదికధర్మసంస్థితికిఁ బ్రత్యేకధ్వజస్తంభ మె
త్తింతున్ దుర్భరవైరిగర్భదళనోద్వృత్తిన్ బ్రవర్తించెదన్.

ఇఁక శాంతింపుము రాజ! తావకమనోభీష్టమ్ము గుర్తించితిన్
సకలాశాముఖసీమ లుల్లసిలె నిష్టప్రాప్తి సంధిల్లె మా
కకలంకోదయభానుమండలమయూఖాగ్రమ్ము లొక్కుమ్మడిన్
బెకలించెన్ వికలమ్ముగాఁ బృథుహిమానీదుర్గ మార్గమ్ములన్.

అనుపల్కుల్ సెవిసోఁకుచుండ సచివుం డాసన్నభూశయ్యపైఁ
గనులన్ విచ్చి పరాత్పరస్మరణమున్ గావించి విప్రోత్తమున్
గని క్రీఁగన్నులనవ్వి భూధవునితోఁ గాల్యమ్ములన్ దీర్ప వె
న్నొకని నాపైఁ బనులంబ్రవర్తిలిరి తక్కుంగల్గువా రెల్లరున్.

తిక్తకషాయగంధిలజలమ్ములఁ గ్రుంకి
ఒడలిజిడ్డున కేవపడెడువారు
తడుపులాఱక కొంతవడి తేపటగ్గిలోఁ
బట్టాంశుకము లాఱఁబట్టువారు
ప్రాయిరాజ కెత్తుగాడ్పున కుడ్డుకుడుచుచుఁ
బాగచూరు కనులంటఁ బులుముువారు
ఆఁకటిచిచ్చున కగ్గమై లోలోన
గొడగుచు నకనకల్ గుడుచువారు

మట్టమధ్యాహ్నమునకైన మాడ్కినంజి
మొత్త మొకట గుడారమ్ము లెత్తినారు
తీర్థయాత్రామిషన్ దిగ్విదిక్కులనక
పరిజనముతోడఁ బయనించెఁ బార్థివుండు.

ఆ దీర్ఘ దీర్ఘ ప్రయాణ మ్మొకపుడు
చుట్టాము డైనది శుద్ధాంతమునకు
అడు గామడైనది యనుఁగు బిడ్డలకుఁ
గూర్చుండి తృప్తిగాఁ గుడిచినారన్న!
పన్నుండి హాయిగా భాషించిరన్న!
గుంటకు గ్రుక్కెడు క్రోలినారేమొ?
నిల్వుగాళుల నంత నిద్రించిరేమొ?
ఉలుకఁ బెర్మాళ్ళగు చోపినన్వాళ్లు
క్షేత్రమున్నెడ నిల్చి సేవించినారు
తీర్థమున్నెడఁ గ్రుంకి తృప్తులైనారు
స్థలపురాణమ్ముల చవిచూచి చూచి
తన్మహాత్మ్యమున కొదల లూఁపినారు
చేసేత దానముల్ చేసి చేయించి
దివ్యలింగములన్ ప్రతిష్ఠించినారు
పిమ్మటఁ బృథుశర్మ ప్రేరేపణమున
దక్షిణదేశ యాత్రామిషం గదలి
మధ్య మధ్యం గొన్ని మజిలీలు వదలి

* మిలమిల మెఱయు చుక్కల బాట దవిలి
వింధ్య భూధర శిరోవీథులఁ వెడలి
నర్మదాంతర్జలోన్మజ్జనమ్మాడి
కార్త్తవీర్యుని శౌర్యగాథలం బాడి
అంచ లంచలుగ బ్రహ్మావర్త్త మెడసి
ఆంధ్ర భూమికిఁ జేరి రటుపైనఁ గదలి
దక్షిణోదధి దాట్టి దరిసించినారు
సప్త గోదావరస్థల వైభవమ్ము
తుల్యభాగా కథాదుల మేళవించి
దక్షవాటీ కథల్ తలపోసినారు
అటు సని శ్రీకాకుళాంధ్ర నాయకుని
సేవించి హంసల దీవి భావించి
నీలశృంగ మ్మింద్రకీలమ్ము దఱిసి
కడుభక్తిఁ గనకదుర్గను సంభజించి
క్రౌంచ భేదన కథాకథన ప్రసక్తిఁ
దరలి శ్రీ వైకుంఠపురము దర్శించి
తిన్నఁగా నమరావతీ ముఖమ్మైమరి
నది, నిధి గలవని ముదితాత్ము లగుచుఁ
దత్పుర ప్రాంత కాంతారమ్ము సేరి
రమణీయ పట కుటీరములు నిర్మించి

---

* మింటి మీఁది తెలదాళు రేకలు కాశీరామేశ్వరపు బాట లందురు. ఈ వృద్ధాచార మనుస్యూత మయినది.

ప్రవిమల కృష్ణాతరంగ పంక్తులను
బ్రొద్దు ప్రొద్దునఁ గ్రుంకఁబోదు రవ్వేళఁ
జూడ మూఁగెడు వారి చోద్య మేమందు
నడుగఁ బైఁబడువారి యాత్ర మేమందు
కొను మీాయూహ సత్యం బన్న దాఁక లే
దితఁడు రాజని నిర్ణయించు నొకఁడు
అయ్య లెచ్చటు వాసి రనువారి కన్నము
న్నభిధేయములకు నజ్ఞాడు నొకఁడు
ఆకృతులిట్టి వెందైన లేవనువారి
ననహానదృష్టిమై నరయునొకఁడు
ఈ వేషముల కర్థ మేమన్న నేమన్న
జన్యుల వంచింప నను నొకండు
గువ్వకోలు గొనుచు గుసగుసలాడుచు
గచ్చపెట్టెఁగినట్లు గదియు ప్రజను
చూచి వారికేమి చోద్యమ్ము గదిరెనో ?
ముక్కుమీాఁద వ్రేలు మోపికొనిరి.

అవసర మెఱిఁగిన విప్ర
ప్రవరులు పృథుశర్మ కిటుకువాఱిన దని భూ
ధవు సన్నిధి కేతెంచిరి
వివిధాశీర్వచన రచన వినిభృతముఖులై.

నృపు డంతంతం గను వాఁ
డపహాస్య వచనములాడు నాత్మీయుల నాఁ
గి పదింబది సమ్ముఖుండై
కృపసేయుఁ డటంచు నొసటఁ గేల్గదియించెన్.

ఇంతలు కన్నులై మొగమదింతయి శర్మ తదీయవృత్త మా
సాంతము విన్చి భూపతికి సర్వజనుల్ జయవెట్టిరంత భూ
కాంతుఁడు దొడ్డనాగ్రణి పకాపకనవ్వెరి పెద్దనాదు ల
త్యంత రుషాకషాయిత దృగంచలులైరపు డొక్కపెట్టునన్.

దిక్కులు పిక్కటిల్లఁ బఱతెంచె జయధ్వను లంధ్రచోళ భూ
భుక్కుల బాహులన్ నిదురవోవని శాసన ఖడ్గగాథలన్
న్యక్కృత బౌద్ధధర్మభజనంబుల భట్టకవీంద్రచాటు కృ
ద్వాక్కుల జృంభణంబు లరివర్గభయంకరమయ్యె నయ్యెడన్.

అది వినుఁడంచు భూమిసురు లగ్గుమహీపతి కాకథల్ వ్యథా
హృదయములన్ వచించి రది యుబ్బడి ముబ్బడిఁ జేసి శర్మప్ర
ల్లదములుపల్కుచుండఁ గృకలాసమువైచి మహాజనమ్ముపైఁ
బడరిరి మాష్టు లయ్యదరిపాటొకనాఁటిదికాదు కాదనన్.

భట్టొకఁ డింతలోఁ గెరలిపాడె సముజ్జ్వలమార జిద్యశో
ఘట్టము లాతఁబోక చటికర్మతులన్ దెగిమాయఁబట్టె న
ప్పట్టునఁ దైర్థికుల్ కలఁకవాఱిరి మాష్టుల దౌష్ట్యమాపఁగా
పెట్టినవారి గూబమెలివెట్టిరి మొట్టిరి నెట్టి రుద్ధతిన్.

గజగజలాడి రేవు తిరుగంబడ నేరమిఁ గంచెకోళ్ళఁ దై
గుజగుజవోయె శర్మ కనుగొల్కుల నెత్తుసెరల్ ఘటించి నాఁ
డజముఖుఁ డేమిసేయఁగలఁ డల్గుమహీపతి యాజ్ఞ దొడ్డన
ప్రజ పెరరేఁగి బట్టు మెడవట్టి బడల్పడఁగొట్టి కట్టినన్.

వెక్కుచుఁ బట్టెడు నుగ్వాలు
గ్రక్కుచుఁ జేయెత్తి మ్రొక్కి కావరె యనుచున్
బిక్కమొగంబున నాలుక
గ్రుక్కెడు నవ్వాది మేనఁ గుక్కచ్చులిడన్.

చూచి మాష్టిలు తిన్నఁగా సురిఁగి రవల
బాదనాయఁడు పెను గడ్డపలుఁగు వంచి
బట్టుమెడఁ జుట్టి యెట్టి దైవమ్ము వినునొ ?
తగు నిదన్ మొఱలిడుమంచుఁ దఱిమి పలుక.

కదలె మహాత్ముఁ డుత్తరముఖమ్ముగఁ బొట్రిలుకాళ్ళతోఁ గడల్
చెదరిన పాగతోఁ జెమటచిత్తడితోఁ బహు దీనవృత్తితో
మదమణఁగారె లెమ్మనిరి మంచిదికాదని యింక నేమిటో
వదరిరి వారువీరు బడవల్పిడివాద మొనర్చి రచ్చలన్.

ఆలింగనము

వసర్గ ఖండము

ఎక్కడికి సినీవార్త బంతే! నిమానవుల్ని బందిపోలులో౯
బాల్యపుపంత పకవ భూపతి కావ్యము సూక్తాపులం
దొక్కని బిల్వంబంచి సమూహాచిర్ల ప్రచరించికోపము౯
బుల్లటం జెండెబల్కె గలుగోయి సభాస్థలి గక్కతిల్లగ౯.

తేరకుం చేరమేసి వివరించెన దూరక కొట్టి కొమ్మన౯
దూఋత పాపరాయడి బ్రోక్షిపుక్తి స్త్రములాచరించిన౯
సైనిక సేతుపాక మూఢజాతి లె పోని స్వజాతి మాత్రు లీ
తీరున కంగళించి పజ తెంతురె? మూఢ్యాని నాపికల్గిన౯.

ఎవరో నైత్రికు తేలుపెంచిరే? పోసి పాలిత్తోం గద్యపుం
దవ్వులస్త్రైల? దొంగస్వర్గిది లటుస్త్రైన యుద్ధాస్త్రైలె
చివరంటకా కెరి బంటుత్రై యుద్ధాపులలో విమస్తులు బాయుటో
శవయజ్ఞముస్త్రైనం బెల్లుటిత్తాయి సభాస్థానముస్త్రై సాత్తెంతురా?

అనినన్ మాహ్వుల [illegible] డిగి కట్టి మోసు లల్లల్ల వం
చిన నాగుబ్బగ కేగ [illegible] క్కృతులు [illegible] సీపు ప్రేలు డెంకతో
మునుముల్ జోత్తుముల [illegible] బెద్దలకు మోముల్ మొత్తినట్లున్న వం
తనభట్టుండెదమోయ [illegible] ంచునభ చెం [illegible] న్నిల్చి కేల్మోడ్చినన్.

గుబగుబలాడి కొల్చు [illegible] డమటుల్ కలసుంకు వద్ద దం
దుబికిన కొద్ది [illegible] డె ప్రజా [illegible] తి తరంగమాలికల్
ప్రబలిన వందులో [illegible] పైన [illegible] సంతలో
దిబుదుబు [illegible] పై [illegible] నల్పించలన్.

పైకిం బత్తాకహ స్త మొగ [illegible] ట్టి స్వపాంకుం డాదరామృత
శ్రీకమనీయ దృష్టులు [illegible] నే [illegible] మోకరిల్లి రా
జు [illegible] క్రమ [illegible] మోత [illegible] డివచ్చితిన్
మీ [illegible] వెంత [illegible] మేలొ [illegible] హాడిన [illegible] న్.

ఈ మహిత ప్రపంచ [illegible] భవత్కృ శౌర్యగీ
తామృత పాన మ [illegible] రాతలము [illegible] పై కవి
గ్రామణినైన నే నై [illegible] గాన మిముల్ డెగి పాడినాడ నా
స్వాముల దీమసంబు [illegible] దైవ సేస్త భూవరా!

ఇతండ కే [illegible] రాజేంద్ర సంస్థాన వి
ద్వాంసుం డేమహబ్రహ్మవర్చసమ్ము!
మొగమూం [illegible] లకమ్మునకైన దీపమ్ముం
గొలుపంచు కొన్నదే గొప్పతనము

శ్రీవారి భిక్ష కాసించి నోరమ్మకొ
న్నాఁడిట్టి మలప లేనాఁడు లేరు
పాషండ గుణ గాన పక్షపాత మదంబు
తలకెక్కి కక్కస మొలుకఁబోయు

పక్షి వాగినట్లు పడిపోవు నన్యాల
సరకు సేయఁ డితని జతనమేమి ?
బండకొయ్య వ్రేయఁ బట్టి తెండని పంచి
తొడిగి రినుపతొడవు మెడ దునుంగ .

కడకు నాస్థితి పులినోటి కండ యయ్యె
" బ్రదుకు జీవుఁడ " యని బైటఁ బడితి నప్పు
డొడలు సెడుటేమి ? ప్రాణమ్మ లుద్ధుకుడిచెఁ
జేఁదు మేసిన పసరమై చెడితి నన్న .

కాలాహి వోలె నఱుతన్
వ్రేలు ఖనిత్రమ్ము నూడఁబెఱికించి నృపుం
డాలోకనారుణద్యుతు
లోలగ ముజ్జ్వాఁత లూఁప నూర్చి వచించున్ .

ఏల వగచెదు ధూర్తు లిటేల వచ్చి
రెవ్వ రలుసిచ్చి రాంతర్య మెఱిఁగి రెట్లు
ధవళశంఖ మహారాజు దర్పితారి
ప్రాణ మానాపహరణ ప్రవీణుఁ డనరె ?

భట్టు

అంటి మంటిమి దాని కింతయ్యె నక్షిప !
మన మహాత్ములలో విభీషణులు గలరు
క్రించులకు నింటిగుట్టు వట్టించినారు
చిట్టచివరకు లంకకుఁ జేటువాడమె .

పాడి రాడిరి బ్రాహ్మణప్రవరులెల్ల
నన్న పాపానఁ బోఁ డొక్కఁడైన నసంధుఁ
ద్వద్గుణము లింత తడవిన దంగగొట్టి
రిట్టి యసమాన బుద్ధు లెందేనిఁ గలరె ?
కలఁతలకు నెల్లఁ బృథుశర్మ కారణంబు
మింటఁబెట్టిన దీపమై మిడిసిపడియె
నన నదెట్లను నరపతి కను సతంపు
మతకలహ మింతకుం దెచ్చె మనుజనాథ !

చేదినాథుఁడంట జితకాశి యసనొప్పు
నతని మంత్రి దొడ్డనాభిదుండు
వానికొడుకు లున్న వా రెనుపోతులు
కొండతోడ మాఱుకొనఁ గలారు .

మ్లేచ్ఛఘాటి కోడి మేదిని విడనాడి
తీర్థములకు బయలుదేరి రంట
అందుఁ జిత్రమేమిటందురా శాక్యముత్రె
బ్రహ్మకైన నంతుపట్టదెందు .

కార్తవీర్యుని పాప సంకటము లంటి
తన్నివృత్తికిఁ జైలశస్త్రము లు వాల్చి
తీర్థములఁ గ్రుంకులను నేఁడు దెంచినటవె ;
దూడగడ్డికిఁ దాఁటెక్కుదురె ? నృపాల !

పైఁగ నియమ మొండు పాటించి రని విందు
నుడువు లెచట వెల్లవడునో యచట
స్థిర నివాస మేరుపఱచుకో నెంచినా
రిట్టి నిర్ణయమ్ము లెఱుఁగుఁ డనుచు .

చోద్య మెసంగి అచ్చపదు చోడనృపాలున కెక్కఁబల్కు నే
విద్యలు నేర్వఁకే కృతక వేషముల్ ధరియింప నేర్తురా ?
మాద్యదిభమ్ములై పిలుకుమార్పఁ గడంగుదురా? శతాత్ములే
యుద్యమముల్ దలంచిన జయోపనతమ్ములుగాఁ గనంబడున్.

బుద్ధ జయంతితోడ మఱపోయిన మాఁకకుఁ బుట్టరాని దు
ర్బుద్ధులు పుట్టియుండును ? ప్రబుద్ధుఁ నచ్చటి కంపియుండు న
య్యుద్ధతుఁ డందుఁబోయి విజయోద్ధరులం గొనివచ్చియుండు నీ
పద్ధతి అోళ్ల రోఁకళులఁ బాడినదే గద? యార్యజాతికిన్ .

వలను నెఱుంగక య్యమునివంటి విజేతయు నైత మెన్ని గుం
డెల నిటు కాలు వెట్టును? కడింది మగండగు గాక యాతఁడిం
దలఁతఁ బోదు రే? బిరుదులై తెగఁజూతుసుగాక నెత్తురే
రులు ప్రవహింపకింత పిసరు గబళింపఁగ లేరు ముమ్మరుల్ .

అన్న మాష్టీల కుముకెక్కి విన్నవించి
రీతి బాపఁడు తొందకిల్లు నోటఁ జొచ్చి
మూఁడి వెళ్లునట్టన్న పూజాద తెలిసె
నేని కృష్ణకు బలి దీయమే నృపాల!

తప్పి జారె నిఁకేమన్న దంగిరందు
రిమ్మగలదేనిఁ దగు పన్ని కమ్మసలుఁడు
తాటలాఁచి చెడ మని కాలుఁదవ్వుచుండ
ద్వారమునయందుఁ గలకల ధ్వనులెసంగె.

కొలు వులికిపడియె బట్టు
ల్లల నుడికెన్ నృపతి సాభిలాషుండయ్యెన్
నిలువునఁ జెమ్మటలు దొరఁగెన్
బలుమోము వచ్చి ద్వారపాలకుఁ డనియెన్.

అవధారు దేవ! సర్వ
వ్యవహారము శల్ల క్రిందులైనది క్షత్రుల్
సివమెక్కి రాజవీథులఁ
గవసిరి వెఱపుట్టి ప్రజ కకావికలయ్యెన్.

పెడదిరిగిన పెక్కులు బా
రెడు బొమ్మలు జంగకాళ్లు లేనుఁగు మెడలా
నడగొండలకుం బెట్టని
తొడవులు కిమ్మన్న బ్రతుకుదురె మాబోఁటుల్.

తమలో వితండవాదములు పెంతురదేమొ?
పరులు నోరెత్తిన బ్రతుకనీరు
వెరవుమైఁ జెవి చవి గఱచికొందు రదేమొ?
చూపఱ నరగంటఁ జూడనీరు
తలవాయఁ బచ్చిబూతులఁ దూలెద రదేమొ?
సణగువారల బాటు సాగనీరు
క్రించులఁబిల్చి పాడించుకొందు రదేమొ?
బట్టువారలఁ జెలకట్టనీరు
భటు లదేమిటన్న బాహాప్పళించిరి
మిమ్ముఁ బొగడువారిఁ గ్రుమ్మివిడిచి
రేమి సెప్పవాఁడ నిటు దాడివెట్టినా
రరుగొ? ప్రాంగణమ్ము దఱిసినారు.

త్రోఁచినడతు రుగ్రదూతల భ్రాతల
జన్నివిడిచె నల్గు జనవరుండు
ప్రభువు చిత్తగించుఁ బనివిను సంతలో
జోదు లొకటఁ గొల్వు సొచ్చినారు.

కడలు గ్రక్కతిల్లఁ నడచువా రల్లంత
పుడమి [illegible] మ్రొక్కి రెడమచేతఁ
బిదపఁ బేరువాడి పేరోలగమ్మెల్ల
విస్తుపోవ నిట్లు వినిచినారు.

రాజేంద్ర! యాంధ్ర ధరా రాజ్యలక్ష్మి నే
నీ బాహుశయ్యపై నిదుర గూరినది
విమతులు నీ యుద్ధ విజయ చిహ్నములు
గౌరవప్రదములు గై సేతు రెపుడు
నిరుపమానంబైన నీ చరిత్రంబు
హారి దష్టకమున యం దవఘళించినది
నినుఁ బాడి యాడక నిదురపో రంధ్రు
లెంద రాంధ్రావని నేల లేదిట్టి
యనవగీత చరిత్రులం దొక్కఁడున్నె!
నీ ప్రాపు వడయక నెగడ దిందొకటి
అగుట నీ యాశ్రయ మర్థిఁ గోరితిమి
కుటిల వర్తను లింతకుం దెచ్చినారు
బౌద్ధుల నుసిగొల్పి బాధించినారు
భట్టుల నెసగొల్పి పరమ నైష్ఠికుల
నరువుగా దుర్భావ లాడించినారు
తీర్థయాత్రల కేగుదెంచు మాకిట్టి
మత కక్ష లేల? దుర్మానంబు లేల!
మనవి చేయుటకుగా మారాజు పంచె
మందలించితి రయా! మరియాద దక్కి
తల మీఱి నడచిన మలప బట్టునకు
మెడత్రుంగ నొక యిన్పతొడవు పెట్టితిమి
కడకుఁ బ్రాణములతో విడిచి పుచ్చితిమి.

కోటి జన్మలకేని గుర్తుండఁ గలదు
మాష్టీలచే రాచమరియాద లెడలి
మమ్ము మా నృపు విక్రమమును గైకొనక
తమ కీడు లేదని దర్పించినారు.
వలెనేనిఁ జెయిచూపఁగలము రమ్మనుఁడు
తలఁకినఁ జే యెత్తి తొలఁగి పొమ్మనుఁడు
పేషణిహానుమంత బిరుదు లూడ్పించి
చౌహత్తమల్లుర శౌర్యమ్ము లుడిపి
పచరింతు మాత్మీయ పౌరుషాదికము
ప్రకటింతు మనుపమ ప్రజ్ఞాదికమ్ము
మిమ్ముఁ గైకొనకింత మేరఁబోయితిమి
శూరులొక్కుమ్మడిఁ జొఁబాఱరైనఁ
జొచ్చి ప్రాణములతో సురిఁగి పో రెందు
నేలిన వారిట్టి దెఱుఁగకున్నారె ?
మనవి పుత్తెంచిన మరలిపోయెదము
ఈ రెంటఁ గీడు మే ల్లెప్పజించుకొని
ఆంక్ష పెట్టించి స ల్లనుసరించెదము
నేఁటికి వత్తు మం చేటమొగాల
విసవిస నడచి రా వీరాగ్రగణ్యు
లంతలో మాష్టీల కాగ్రహమ్మెసఁగి
జొహొప్పళించి భూపతివంకఁ జూచి
ముంచొడెడ చే యెత్తి మ్రొక్కునందులకుఁ

దత్కరాగ్రహమ్మెల్ల తలిగింపవలయుఁ
గొంచక కొల్వు సాత్తెంచినందులకుఁ
గలువోవ నారదండలు వేయవలయు
వాచవు లెడలఁగా వాఁగినందులకు
కొండనాలుక లంటఁ గోయింపవలయు
తమరాజ టరిది పెత్తనగాఁడటతఁడు
ఈవలనం బేదలేలుచున్నారె ?
తమ్ము గ్రైకొనమన్న దండింతురంట
ఇచట దక్కవదిన్న దెవ్వారు చెప్పుఁడ !
ఒకయూరి కాఁపు వేరొకయూరి వెట్టి
పరదేశికే యింత పౌరుషమున్న
మాదృశులకు నెంత మాత్సర్యముండు
నీ యుడుతూఁపులకే పెలెట్లదరుఁ ?
బోటుబంట్లయి తాము పోడిచి గెల్చుటకు
నుట్టిగట్టుకొని యిఁ దూరేగుచుంటి
మధిప ! చూతురదేల? యూన పెట్టింపుఁ
డౌ దలల్ వ్రేసెదమని పండ్లు గొఱికి
కలవింకముల పీడ్చి కాల్ద్రివ్వనెడల
ఆగడమేమి చెప్ప ? అవి యబ్బలు వీరుల ఫాలపట్టికా
భాగములందు వ్రాలి చిద్రుపల్ వడఁగా బొడిచెఁ దభాగ్యముల్
జేగురుముద్దలైనఁ నెడ చేఁగొని నేలకుఁ దాఁచి రాతెకుఁబోఁ
గాఁగల కార్యమిట్టి యెడఁ గాదన నోరువ దుగ్రకోపముల్.

అప్పుడు గొంకరాజు హృదయమ్మునఁ గొంకియుఁ బైకిమాత్రమి
ట్లొప్పమి సంఘటిల్లుటకుఁ నోర్వక మాష్టుల నొత్తివల్కె మా
చెప్పెడిదేమికద్దు వివశీకృత చిత్తులు ధర్మనిర్ణయం
బొప్పరు పిన్న పెద్దలన రుద్ధతులై తెగఁజూతు రెల్లెడన్.

అన్న మాష్టులు తలవంపులైన వంచుఁ
బిచుకలం జంపు తులువల పీచమడఁప
బ్రతిన పట్టితి మింక మా బ్రదుకు లేల
తల తెగియుఁ దోఁక బ్రతుకు టెందులకుఁ గాను.

పొగడ దండవెట్టి పొడిపింతురో లేక
సోదె గొందురో వివాద మేల?
ప్రాణపణము తోడి పందెమ్ము సఱు మనుఁ
జెట్టిఁ జైనఁ గన్ను గొట్టఁగలము.

రాజు

మేర మీఱు టెంతవారికిఁ గూడదు
గర్వగంధ మింత గాన మెందు
మా ప్రదేశ మేమి? మా పుర మ్మెడ సొచ్చి
వెఱపు దక్కె జబ్బ చఱతురయ్య?

ఇట్లు వచియింపుఁ డని పంచెనే విభుండు
పొడిచి గెలుచుట కంచెఁ గాఁబోలు నతఁడు
కాని చెయి చేసికొను బుద్ధి కలదయేని
మేము పెట్టిన యాంక్షకు మీఱరాము.

మీమీ జయాపజయములు
మా మర్యాదలకుఁ దీరుమానము లగుటన్
మీ మానవేంద్రుఁ డోడ్కొని
కామకరండంతఁ దేలఁగల దఖిలమ్మున్.

అనుటయు వారురక్తముఖు లన్నిటికేము గలార యింత మా
జనపతి తోడటన్న నృపసత్తముఁ డిట్లను మీరు మాష్టులన్
జెనకిన వారు మీ పతికి సేవలొనర్తురు వారలోడిరే
ననుగువిభుండు బాంధవసమన్వితుఁడై మముఁగొల్వఁగావలెన్.

కలవింకలఁ బొరిగొని నం
దులకున్ సిగలంటఁ దఱుగుదురు మాష్టులు మీ
కలబిరుదు లూడ్చి వారలఁ
గొలువవలెన్ బాసదప్పఁగూడ దెట్లైనన్.

దూతలు

మీ రనినంతకున్ దగుదు మే నృపచంద్రమ! చెడ్డఁబడ్డ వా
క్రూరులవల్ల లాభమొనగూడదు మా దొక విన్నపమ్ము క
ద్దూరక పందెముల్ చఱచుటొప్పదు మీరుజయింతురేని మీ
కోరినయట్లొనర్చుటకుఁ గొంకము మే మొకవేళ గెల్చినన్.

మీ సుతనిచ్చి మా యనుగు మేదినిభర్త కొకింత గూర్చుఁడ
ధ్శాసనమిచ్చి మన్పుఁ డఖిలాంధ్ర ధరాతలవైభవప్రభా
భాసురకీర్తివై పడుపుఁబన్నిదముల్ పచరింతురే? ప్రశం
సా సముపేతవర్తనకెసంగు మహాభుజులింత మెత్తురే?

చోడగొంకని కిది చోద్యమ్ముగాఁ దోఁచి
కొంత తలఁపులోన గ్రుక్కి త్రుక్కి
ఎట్లు తెగక తుదకనిష్టమ్ము సూచింప
మాష్టులీడఁబోక మల్లబడిరి .

సభకు నోడలు వెఱఁగి సమ్మతించినతోన
బట్టువాని కుఱక పండ్లుపులిసె
సురిఁగిపోవఁ దలఁకి చోడుండు తలయూఁపె
నంతలోన సభ సమాప్తమయ్యె.

మఱునాఁడు చాటఁబంచిరి
పురమున నివ్వార్త విన్న పురుషులు స్త్రీలున్
పరువడి జనుదెంచిరి క్రి
క్కిఱిసిరి యక్కట కటాల క్రిందన్ మీఁదన్ .

వేరు వేరఁ బేరు పేర నిర్వార కిర్వు
రధిపునాజ్ఞ నిలిపి రవల నివలఁ
గాలనిర్ణయ ప్రకారమ్ము నిర్ణేత
లొండొరులను విడిచి రుద్దవిడిన .

జనము లొత్తగిల్లి చప్పట్లు చఱచిన
నుచ్చలికిఁ బొగడ్త లుప్పతిల్లె
మాష్టు లోడియు మిన్ను మన్నేక మైనది
ఇతరు లోడియుఁ బ్రాణ మీల కఱచె.

గీతా

వారెవా? పెదమాష్టి వంటిఁ డున్నాఁడయా?
తోరహస్తము సూపి త్రోచి విడిచె
చినమాష్టి తక్కువ దినె నేమి? సీసక
మ్మున నుప్పళించి బొమ్మలు వగిల్చె
బ్రహ్మనాయం డటే పైకెత్తి పెదమాష్టి
సదుగులు వడ నేల కడిచినాఁడు
పేర్ణి డటే వాని పెదతల కీలూడ
చిన మాష్టి కోలెమ్మ తునిసినాఁడు

పాప మన్నన్న? మాష్టీలు బ్రదుకు టరిది
ముక్కునన్ నోట నెత్తురు గ్రక్కి రదిగో?
కాలు సేతులు దేలి వగర్చు సాగెఁ
గొంప మునిఁగిన దని ప్రజ గొల్లుమనియె.

వేత్రహస్తులు జడిసి పిర్యాదు సేయఁ
దెరలి పాయలు పాయలై విరిగె గుంపు
కత్తితో వ్రేయుఁ డది పరీక్షకె సుమండి
భూపతి మొగాన నెత్తురు బొట్టు లేదు.

ఒక దగ్గింపఁడె? మల్లువారలఁ దదుద్యోగమ్ము లేమందుఁ గొం
డకు మోటించు నెడన్ దలల్ వగులకుండ న్నేర్చునే? నీచులు
త్సుకుల న్మెచ్చరు మెచ్చువారలహసింతుర్ వారి మెప్పింప దా
తకుఁ గాదాతని తాత కైన వశమా? తా నెంత వాఁడైననున్,

పొగడకున్న వారి పుట్టి మునిఁగెనేమి ?
కోప దృష్టి కడలు కొలుపనేల ?
కుటిలనీతిఁ దక్కు గుణము గ్రహించెడు
పశువు సైత ముచ్చదశకుఁ బోవు.

వారి వేరములఁ గణింపక భుజావష్టంభ సంరంభమే
పారన్ భూపతిమ్రోలకుం జని నమోవాకమ్ము లర్పించినన్
స్మేరాంకూరము లుల్లసిల్ల నృపుఁడాశ్లేషించి నట్లద్భుతో
దారప్రేమ వెలార్చినట్లు తమహస్తస్పర్శ గావించినన్.

మాద్యదిభరేఖఁ బోల్చు నమ్మానధను లు
దాత్తభంగిఁ బ్రవర్తించి రలబలమ్ము
లడఁగినంతన చతురంతయానములను
మువ్వురు సుగాంగ ప్రాసాదమునకుఁ జనిరి.

పవలు దివ్వటీలు లవ్వల నివల వెలుఁగ
నవ్యకర్పూర నీరాజనమ్ము లొసఁగ
నడవలం దడుగడుగున మడుఁగులొత్త
విస్మయము మెసంగ నడచి రా వీరవరులు.

అలుగురాజు

పంచమఖండము

అంతటఁ జోడగొంక నృపుఁ డాంతఃప్రకారము తప్ప కల్గు భూ
కాంతుని బిల్వఁబంచి తన కన్న కుమారిక నిచ్చి పెల్లనా
డెంతయుఁ బ్రీతితోడఁ జదివించెఁ దదీయ వివాహ మంగళం
బెంతని సంస్తుతింతు మటు లిప్పటికైనవి చూడ మేయెడన్.

అరణము పేర నల్గు వసుధాధిపుఁ డుబ్బున నొండు రెండు వ
త్సరములపాటు మాతుల నిశాంతమునన్ నివసించి నిత్యమ
ప్పరిసరసీమలన్ జలధిభంగములం దసివార్బయళ్లగాఁ
దిరిగె నమాత్య బాంధవ సతీ జన సంగతుఁడై ప్రశాంతుఁడై.

వీరవసంతముల్ నెఱప విస్తృత భూముల కాసఁజేసి గం
భీరపయోధితీర పృథివీస్థల శీకర వారిపూర కా
సారసమీర వార పరిచాలన చారిమ చాపలంబులన్
గోరి వసించె నల్గునృపకుంజరు డప్పటి కోడరేవునన్

పాల గులాబివన్నె గల పట్టుల నేరిచి ధర్మసత్ర దే
వాలయ దీర్ఘికావన సముంచిత వర్తనముల్ సృజించెన
య్యార్యు లడంగినన్ గుఱుతు లున్నవి పెక్కువుడైనఁ దద్యశో
మూలకముల్ విదగ్ధజనమోహకముల్ గలవెన్నొ గ్రామముల్.

శీలమాంబ పేరఁ జీరాల పేరాల
పేరిసీని పేర వెలసె నంచుఁ
దజ్ఞులైన కోవిద గ్రామ వృద్ధులు
చెలఁగి కట్టుకథలఁ జెప్పుచుంద్రు.

వీరిచట నెలవుకొన్నన్
భూరమణుని చెంత నింకఁ బుట్టుగతులు లే
వూరా పేరా! మన కని
భీరులు పితలాటకములు పెట్టిరి పెలుచన్.

గోంక నృపతి భావుకుఁడు బుద్ధరాజిందు
కర్జ మెఱిఁగి గజ్జె గట్టినాఁడు
కొంతవఱకు మంత్రి కొమ్మన్న మూలాన
నాట కట్టుకున్న దల్పులకును.

వైదిక ధర్మమార్గమున వర్తిలు కొమ్మన బౌద్ధధర్మ వి
చ్ఛేదన మాచరించుటకుఁ జేసిన యత్నము లిన్నిగావు రా
జాదరణమ్ము పెంపున మతాంతరు లెవ్వరుఁగూడ బౌద్ధమున్
గాదన నోడి రక్కతనఁ గంఠముపట్టె నమాత్యమౌళికిన్

మన పృథుశర్మ కొమ్మనకుమాత్రము ప్రాణసమానుఁడాతఁ డీ
తనికడ గూఢవృత్తిఁ బరతంత్ర విభేదన కర్మకాండ మ
ల్లనగ్రహించువాఁడలఁతులంజనునే? తనకెంతొ కూర్చువాఁ
డనుగు నృపుండు బౌద్ధునకు నల్లుఁడనన్ విని యెట్టులోర్చెనో?

నాఁడది పూర్ణిమా నిశ మనస్విని కొమ్మనపత్ని మండువా
నీడ బరుండి వ్రేళుల గణించుచుఁ బ్రక్కల కొత్తగిల్లుచున్
వీడియ మింపుగా కదర వ్రేయుచుఁ జేటిక నోరవాఁకిటన్
జూడికి నిల్పి సందుదెసఁ జూచు నదేపనిగాఁ బదిం బదిన్.

వెన్నెల వెల్లిం దేలెడు
సన్నని జాబిల్లి పడవ చందమ్మునఁ గొ
మ్మన్న గృహద్వారము దెస
కు న్నడచెన్ ముసుఁ గొకండు కొండొక వడికిన్.

వచ్చె తడవుగ వాఁకిట
నెచ్చెలి వైదొలఁగె నవల నిభృతకరంబై
వచ్చిన వ్యక్తి సరాసరిఁ
జొచ్చె నడవ కంత నవ్వు చూపులు వొలయన్.

కొమ్మన మంత్రి సతీమణి
ర మ్మని చేసన్న చేసి రాజ్యశ్రీ ? యా
కమ్మని వెన్నెల నీ కొక
సొమ్మైనది లేక యిందుఁ జొరశక్యమ్మా ?

రాజ్యశ్రీ

అవును రాజవీథి నభిసారికాశంక
వొడమి భటులు విడిచి పుచ్చి రందు
నవహిమావకుంఠనము సాంద్రచంద్రిక
జాడఁ దెలియనీక సాయపడియె.

ఎన్ని వడక తప్ప దీర్ష్యుఁ డున్నచో
దోసకారులకునె తోడుపడును
అతని కతన లోక మంతయు మఱచితి
నెప్పు డవసరములు దప్పనైతి.

కొమ్మన పత్ని

ఇపు డేల? దూలవగచెదు
కపురపువిడె మిచ్చినాఁడె కాదనవలదా?
కృపఁ గలఁ డని మురిసితివే
నెప మిడియెద వతని కింత నేరుపు గలదే?

ఇంత దెలుప వచ్చితే క్రొత్త విషయమ్ము
త్రవ్వి తెత్తు వంచుఁ దలఁచుచుంటి
సరిగ నతఁడు వోయి సంవత్సరం బాయె
బౌద్ధ గురుపదమ్ము వడసె ననరె?

పై డంత పాపసానికిఁ
తోడం బుట్టినవు నీకుఁ దోఁపదె? బాపం
జూడని బాడెడి వాఁడో
పోడుములం గరఁగి ప్రొద్దు పుచ్చెడి వాఁడో?

అనుచునుండఁ గొమ్మనామాత్యుఁ డరుదెంచి
శర్మ మూలెగా? విచారమేల?
మూఁడు ప్రొద్దు లాయె మొనగాఁడు గతియించి
శవ పరీక్ష నేఁడు జరుపఁ గలరు.

రా రం డని వా రిర్వుర
నూరార్చుచు లోని కరిగి యొండొండ సమా
హారతి నూర్చుచు వారిన్
జేరం జని చెవులు గఱచి చెప్పె నదేమో?

అప్పు డప్పుడ గొల్లు మన్నది కొమ్మన్న
యిలు నలుమూలల నేర్చినట్లు
తమ్ముఁడా! నిను మతాంతరు లెంతకుం దెచ్చి
రని మంత్రి పత్ని యల్లాడఁ దొడఁగె
దైవమా! యని నేలఁ దల మోఁదుకొంచు రా
జ్యశ్రీ పదింబది నలవటించు
నిశ్చేష్టుఁడై వేడి నిట్టూర్పు విడుచుచుఁ
గొమ్మన్న కన్నీరు గ్రుక్కుకొనియె

అంతు దెలియక పనికత్తె లావు రనిరి
తమకుగల పరివారమ్ము త్రొక్కులాడె
నిరుగు పొరు గొక్కరి మూఁగె నేమిచెప్ప
నొక్క కొలికికి వచ్చె వారున్నవాడ.

తెలవాఱు సరికి రాచన
గళులన్ కొమ్మన్న దుఃఖగాథలు చిలవల్
పలవలుగాఁ బొక్కిన భూ
తలపతి తనుఁ బిల్వఁ బంచి తథ్యం బడుగన్.

కొమ్మన్న కన్నులు చెమ్మగిల్లినను
ధీరత వాటించి తెల్విమైఁ బల్కు
ఓ గోఁకరాజేంద్ర! భోగభాగ్యముల
నే లోటు లేదు మీ పాలిత ప్రజకు
కలకాల మితర యోగక్షేమములకు
ప్రత్యక్ష దైవమై ప్రభవించినార
లడిగి నారలు గాన నొడువు చున్నాఁడ
సంతాన మిహపర సాధక మ్మందు
రందులకు న్వాలి యైన దీజన్మ
మా మామ చిక్కయామాత్యు లింతెఱిఁగి
తన ముద్దు కొడుకును బనిచె మాకడకుఁ
జిననాఁటి నుండి నా శిక్షలం బెరిఁగి
ఆతఁ డింతై యంతయై తుట్టతుదకు

బౌద్ధులం గలిసి మాపైఁ గాలు ద్రవ్వేఁ
ప్రీతిమైఁ గన్నులఁ బెంచినందులకుఁ
జూచి చూడక యిల్లు త్రోచి పెట్టితిమి
పీఠాధిపతి యయి పెద్దకాలమ్ము
అమరావతీ చైత్యకాధిపత్యమున
బౌద్ధ ధర్మములం బ్రపంచించినాఁడు
మాఠరశ్రీ యను మాఱు పేరొంది
ఈపాంగ్యమున యుండె యేడాది నుండి
పలుమాఱు మీ సన్నుతుల నందినాఁడు
ఘటకు లైనను గాలగతిఁ ద్రోవలేరు
మొన మొన్న నిర్యాణమును జెందె నాతఁ
డవసాన కాలమం దాత్మ శిష్యులను
తన ముద్దు సెల్లింపుఁ డని వేడెనంట
ఏమియు లే దింత కీ కళేబరము
పెంచిన వారి కర్పించినన్ జాలుఁ
జేసేత నను మన్న సేతు రావారె
పెంచిన నేరమ్ము పెడఁబాయ దెందు
నటులైన నీచైత్యకారామ మందు
హాయిగాఁ గను మూతు నని నిర్వచించి
తనువు చాలించి నాఁ డని విందు మధిప!
ఆతఁడు పూర్వాశ్రమంబున యందుఁ
జేడియ నౌకరితఁ జేపట్టినాఁడు

మత భేదములచేఁ గలఁత లెన్నొ గూరి
ఎడసిరి నేఁటి కాపడఁతి మశిఖమ్ము
చూడ లేకున్నాము సోదరి సోదయుఁ
గడముట్ట కున్నది గాన నా సుకృతి
శవము నర్పించినఁ జాలు మా తన్న

అంత విని విని బుద్ధ రాజాగ్రహమున
నవసధాభ్యంతరమ్మైన యూదు నుండి
దగ్గి నకిలించి కఁబమ్ము దట్టి విసువ
రా జొకించుక సంశయగ్రస్తుఁ డగుచు.

ఎల్లవెంటఁకును నీవు మేమైయుండ
దీని కింత పెనఁగ దేనికందు
మయ్యానఘుఁడు మీకు నాత్మబాంధవుఁ డని
ఎన్నఁడేనిఁ జెప్ప రింతదనుక .

మంచిదైన నేమి? మాధ్యాహ్నికంబులు
దీర్చి రండు కొల్వు దీర్తమవల
మానసీయు లిట్లు మఱుఁగ రాదన నాతఁ
డాస లుడిగి సెలవు దీసికొనియె .

బావ గొంకనృపతి పజ్జను నేతెంచి
బుద్ధరాజు కనలు పుట్టఁబలుకఁ
పరమ నిపుణులైన బౌద్ధపదాచార్యు
లిట్టి ఘట్ట మన్వయింపవలయు .

చిక్కన బిడ్డ నిచ్చెనని చెప్పు నతం డెపుడిచ్చె సీతఁ డే
మక్కువఁ దెచ్చి పెంచెఁ దనమంతన మెన్నఁడు నేర్చెనైన న
య్యక్కఱవుఁ డెందుఁబోయె నపుడాఁట యెట్లు ఘటిల్లె నిప్పుడీ
కక్కస మేలవచ్చె మొసగాఁ డితఁ డెంతయు లేఁడు చూడఁగన్.

ఒకయేడాదటె మీఁబహూకృతుల నెన్నో పొందినాఁడన్న మా
టకు శంకాన్వితమయ్యె మానస మెటాటంబింత గుర్తింపమా?
అకలంక స్థిరచిత్తుఁడైన మనుజుం డస్య ప్రభావామ్ములన్
బ్రకటింపంగమకించు నెవ్వఁడిటు సంభావింపఁ డాత్మీయులన్.

తనకున్ బొద్ధము నచ్చకున్న మన శాతంకంబులే దాతఁ డీ
మన నెన్నాళ్లనియుస్మతాంతపులఁగొల్చెన్ మంత్రి చిక్కన్న బి
డ్డను గైకొన్నది మాటమాత్రమనినాఁడా ? పోనితాఁ జెప్ప కు
న్ననులోకుల్ గమనింపరా?యిదిపతంత్రంబంచు భావించెదన్.

అలుగుక్ష్మాపతిఁగొల్చి భూమిసురుఁ డేడాదైన దెం దేనియున్
దలసూపం డతఁ డెందుఁబోయెనో? యథార్థంబించుకంతైన నె
వ్వలనన్ దేల దిటీపలన్ బరులు సెప్పన్ వింటిఁ గృష్ణానదీ
జలభంగమ్ములఁ దేలఁ దచ్ఛవపరీక్షం జేసి రం ద్రెండఱో.

ఆ దుష్టుండిటు దుష్ప్రచారములఁ జేయంబోలు నన్నిచ్చుఁ డిం
దేటుర్బోధలు సేయుకెందఱను బైకెక్కింప కేమాను ? మ
ర్యాదామారుల కాత్మహత్య సుగుణం బాపాటి ధైర్యమ్ము క
ద్దా ? దుర్జాతి నశింప దన్యహాసన వ్యాపారపారీణమై.

మిము నానాఁటికిఁ గొల్చినందులకె సుమిన్నా? మాతర శ్రీశివ
ట్టము గట్టించితి రైనదాదిఁ దనచేష్టల్ చూచినన్ మానుమా
త్రము లోలో ననుమానముప్పతిలె సంతంబోవ తత్పార్శ్వభా
గములన్ నిచ్చలు తాఁప్రసక్తిని మటుమాగా జేసి నే దేనగున్.

అనుమానించకొలందిఁ జేల్పి రి గహస్యాబతయుక్ శ్రీరసా
యన సేవాఫలితమ్ముగా నతని గేహంబాంచు మార్గొండె మో
మునమచ్చల్ పొడసూపి నేత్రముల దేమోపచ్చడాలొందె నే
మని శంకింతము చెప్పఁ జాతిని మతవ్యామోహ మెప్పాటిదో?

తన నిర్యాణ సమస్య చోద్యపడని బౌద్ధస్వాంతము లూహించి ర
ప్పని బ్రహ్మాదులచేతఁ గాడఁటు భుజాపత్రింబ సూంతమ్ము గ్రమిం
గి నీరీహుండయి నేల వ్రాలెనఁట దుర్జేయుంబు తద్ఘోర మా
రణయత్నంబగుటన్ బరీక్షకులగుచ్ బ్రచ్ఛన్న బౌద్ధాకృతుల్.

కావునఁ దెంపు సేయుచుఁ జుకక్షమె బుంగుఁడమాత్యుఁడన్న చోఁ
గేవలుఁడా? సమస్త మెఱిగించితి మీ కుది కెక్కఁ జెప్ప నే
నే విధివాఁడ నంచుఁ జనియెన్ నృపుఁ డూఁకొనుచున్ విశంకట
వ్యావృత కంధరుండయి చివాలున లేచి చనన్ దనంతటన్.

వేళాఘుంటిక మ్రోసెనంచుఁ జను పత్నీభర్త నిస్తంద్ర దృ
గ్గోళమ్ముల్ చలనప్రవృత్తిదీక్షితులది మ్యాగ్రహమ్ముల్ బ్రాఁకఁ జే
వ్రేళుల్ ముందల నూఁపి ద్వారము దెసన్ వీక్షించుచుం బోవురా
ణ్మౌళిం గంచుకిడాసి పల్కెనట ఘంటానాదవృత్తాంతమున్.

కొమ్మైన ప్రేరేపణ పైని
ణమ్మై స్మృహాగార ప్రాంగణము సొరఁబడి కం
బమ్మైన వ్రేలెడు గంటా
క్కమ్మైపి వ్రాయించి యొప్పుచుసురసురనుచుఁ .

కడలేని హాస కెంక్కడ దాఁపురించె నే
ఉగన్నాట్లు తప్ప శేషైనబాది
పూచిన తంగేటి పొల్పుఁ గ్రాడి మేని
కీపాటు ఘటియిల్లె నేమివిధము ?
ఎదురేగు వారు మామొప్తనీ కాఁకుదు
లేనోము నోఁచెనో ? సెలుకపడదు
తల త్రాడు త్రెంపి నిప్పులువోసె నో చెల్ల
ఊఁకవంతలబుఁగ మంతున్న నేమి ?

పసుపు కుంకుమమున్మై పా హైన ప్రొడున
కేష్పి లాభమేమి ? యేష్వౌ కేమి ?
కరిన దైవమునకుఁ గన్నుఁ గుండ్ల జెనగారఁ
జూడలేకపోయె సుదతి సుఖము.

చిన్నికూఁతు రింత జీవించి నలువురి
కనులయెదుటఁ దిరుగఁ గలదఁటమ్మ !
బాధ లెన్నియైన భరియింపఁగల మందు
మగఁడు లేని బ్రదుకు వెగటుఁగాదె ?

అని రాజ్యశ్రీ కిరుగడ
వనితలు గ్రమ్ముకొని యేడ్వవలదోయమ్మా !
జనపతి గలఁ డాయయ్యకు
వినిపింపుము నీదుకోర్కె వితథంబగునే ?

ఏకవేణివైతి వేడాడిపాదవున
నీసతీత్వ మమృత నిర్మలంబు
బౌద్ధుఁడైన పతికిఁ బాసిన యిల్లాలి
కతని ననుగమింప ననువుపడదె ?

రమ్ము పాదము గొంక రా జేమి తేల్చునో
చూచుకొంద మంచు సుదతు లెల్ల
దుఃఖమూర్తి యైన తొయ్యలిఁ గొనివచ్చి
నడవ నునిచి యేడ్వఁ దొడఁగి రపుడె.

ఉర్వీనాథుఁడును జతుర్విధాన్నంబులఁ
దృప్తిమై భుజించి త్రేచి లేచి
స్వర్ణ వర్ణ చంద్ర శాలికాజాల కాం
తికము నందు సేద దేఱుచుండ.

సంబెళి వహించి యొత్తు పీడ్యం బొసంగఁ
పడఁతి యొక్కర్తు వెలితమ్మ పడిగఁ దాల్ప
మసల కించించు కొకతె చామరము వీవ
నన్నుకొను పతి చెవి సోఁకె నార్తరవము.

త్రోడన లేచి పావలను దొడ్డి గృహోపరికుడ్యపార్శ్వమం
దోడక నిల్చి చూచు నృపు నూరకఁ గన్గొని చేతులెత్తి య
చ్చేడెలు గొల్లుమంచు సొద చెప్పిరి చెప్పుచు నేడ్చుచుండి రా
గోడెటువంటి దేమి టనుకొందురొ ? రాల్గరఁగించి తీరెడిన్.

తమ మధ్యన్ రాజ్యశ్రీ
సమయోచిత నటన కింత జతపడ నీళుల్
నమలుచు మోముఁ జెఱఁగిడి
కమలుచుఁ గన్నీరు గ్రుక్కుకొనుచుం బలికెన్.

ఓయి దయామయా ! పలుకనోడెద దేవరవారి దృష్టిలో
న్యాయ మడంగిపోయె నొగఁడెట్లయి మీ రిటులైన మాకిఁకన్
సాయము సేయువా రెవరు ? సాకెడువా రెవ రార్తు లెంత వా
పోయిన నేమి ? సుంత దయపుట్టదిదెక్కడి పాపకర్మమో ?

ఏవారి నన్నుఁ జెల్లునె ?
దైవము నను చుంటి సరియు ధర్మజ్ఞులు లే
రో విశ్వ మిటువోయెనో ?
భూవర ! మా యుసురుగొట్టి పోరె ? దురాత్ముల్.

అబల శుభం బెఱుంగ నపుడైనది పెండ్లి తదాది నాఁడు నాఁ
డు బికెడు ప్రేమభంగములనూ. గతి యెందుకుఁ గన్నుగుట్టెనో!
ప్రబలురు భార్యభర్త నెడఁబాపి తనుం దెగటార్చి రీశ్వరా!
అబల ననాథ నార్త నసహాయ నమాయిక నాదరింపవే!

ప్రాణసమానుఁడైన పతిఁబాసి మతే జగ మేలుదాన నో
మానవనాథ! నా పతిని మాత్రము కంటికిఁ జూపుఁ డంత నే
ప్రాణము నిల్పుకొన్న దటుపై భవదిష్టము లేదయేని నా
చే నయినట్టి దాత్మప్రవచించెడిదే జరుగుఁ నిజమ్ముగన్.

ఆఁడుజాతి నుపేక్షించి నంతకాల
మెట్టి దేశము మునుపడ దెనక మెసఁగ
డాఁడు పుట్టువె హేయ మం దనదపాట్లు
కుక్కలైనను బడవండ్రు గొంకరాజ!

ఆర్యపత్నికి సంస్కార మవసరమ్ము
ధర్మ మెడసేయఁదగదు భూథవున కగుట
నెంతకైనను మిమ్ము మెప్పింతు ననుచుఁ
బుడమిఁబడి తాలుగరఁగ వాపోయె నాపె.

ఈ కరణిన్ వచించి పలవించు సతిన్ గని గొంకరాజు చి
త్రాకృతిమాడ్కి నిల్చి పరమాదర మేదురదృష్టిఁ బల్కె నీ
వ్యాకులచిత్త భర్తృవిషయమ్మవిషహ్యముగాన నీమొ న
ట్టాఁకలఁబెట్ట కార్తిహరమైన ప్రయత్నమొనర్పఁ గోరెదన్.

సాహసంబు స్త్రీకి సద్గుణంబను సూక్తి
వింటి మప్పుడపుడు కంటి మిప్పు
డంతుపట్టనేర వింతుల చెయిదముల్
చుఱుకు గల్గినపుడ చూడవలయు.

న్యాయమున్నది ప్రభువు లున్నారఁటంచు
వగ పుడిపి పంపుఁడని తగువారిఁబంచి
ధర్మసోపాన విన్యస్తపాదుఁ డగుచు
నెమ్మదిగ మందిరాభ్యంతరమ్ముఁ సొచ్చె.

అలుగురాజు

షష్ఠ ఖండము

కొమ్మనమంత్రి కోర్కె లోనగూడిన వాతని నింకఁ బట్టెఁ బ
గ్గమ్ములు లేవు తద్గృహముఖమ్మున నీలితెరల్ దవిల్చి రం
దమ్మున కందమైన ప్రమదావనమంతయుఁ మూఁగవాతె నం
దమ్మడియేడ్పులూరుపులొకొక్క ప్రయోజనముగ్గడించెడుఁ.

శవ సంస్క్రియలకు నార్య
ప్రవరులు దలపడినతోన బౌద్ధులు స్థావ
వ్యవసాయ మ్మెత్తిఁగించిరి
చివరకు బంధులె సమాధిచేసి రదేమో ?

బుద్ధరాజాదు లొక కొంగ బద్ధమతులు
సంశయాత్ములై గూఢచరుల నునిచి
రిమ్మహార్థమ్మెఱింగి వర్తించువాఁడు
కొమ్మనామాత్యుఁ డొక నిశీథమ్మునందు .

ధైర్యసాహసములు వెన్నదన్ని నిలువ
ఖర ఖనిత్రాది సాధనోత్కరము మెఱయ
మలఁగి చూచుచు శర్మ సమాధి దఱిసి
గునపమునఁ గుళ్ళగించె నాగోరిమిట్ట.

చితచిత లాడెను నోడ లం
దతుకులుగా నూడి గుప్పుమని దుర్గంధం
బతిమాత్రమై కలంచినఁ
గొతుకుచుఁ దచ్ఛవము నఱిపికొని పైకెత్తెన్.

తోఁప తోఁప యగుచుఁ దోడు పూడి దప్పెమ్మె
కొను నీళ్లు వెడలఁ గ్రాఁచుచుండ
నేవ పడక పత్ర మెడలించు తఱి నావు
లింత తెసఁగి కన్ను లింత లయ్యె.

చప్పున సంశయం బొదవి సవ్వడి దిక్కయి పంచప్రాణముల్
గుప్పిటఁ బట్టి వ్రేల్గఱచి కొంచిఁకఁ గార్యము దప్పివచ్చె నం
చప్పటి కప్పుడే నటనకై హృదయ మ్మొగఁ జేది కన్నులన్.
జిప్పిలు బాష్పముల్ దుడిచి చేఁదుగ్రసించినటుల్ వగర్చుచున్.

నా తండ్రీ! నిన్ని చెను
చేతులతోఁ బెంచి పెద్దఁజేసితిఁ దుదకీ
రీతిన్ మన్నొనరించితి
నేతీరున దుఃఖజడధి నీఁదఁ గలాఁడన్.

కన్నులఁ గన్న మూఁడె మహకారకము తీఱును తల్లిదండ్రు లిం
కెన్ని విధాలఁ దూలి తపియింతురో ? నీ వెస కూర్మి పెంపునన్
అన్నము నీళ్లు రోసితి మహాప్రియ శరీరము వాసి పోవలే
కున్నది ప్రాణ మే బ్రదికియుండఁ గనెవ్వారి నుద్ధరించెదన్.

పోల్ల యొకటి కూరక మున
పిల్లం దగ దండ్రు నుండు వెనుకలు లేకి
ట్లల్లాడించెను దైవము
చల్లఁగ వర్ధిల్లు నార్యజన పూజితమై.

త్యాగధనాగ్రణి మెచ్చం
ప్రోగును కోట్లునపు లోక పూజలు జరుగన్
వేగకమున్న మహాంతక
లాఁగకమునె కొంచి పోమనవి వినతుండై.

పసిఁడి జన్నిదములతోఁ బచ్చలహారమ్ము
నెపైమ్ముగా మెడఁ జుట్టినాఁడు
రవల యుంగరము తో రత్నకంకణము తోం
దొరవాటుగాఁ జేయి దొడిగినాఁడు
కట్టు దువ్వలువతోఁ బట్టుదుప్పటి మెల్ల
కడలొత్తుగా మేనఁ గప్పినాఁడు
పునుఁగు జవ్వాదితో ననుపు గంధమ్ము తో
కొల్లగా నిలువెల్లఁ జల్లినాఁడు

నిబ్బరము దోఁపఁగఁ బ్రజక్షితిఁ జొచ్చినాఁడు
సరగ దట్టెమ్ము నటఁ బాటుపడఁ జేసినాఁడు
మెలఁకువగఁ బత్ర మూహించి వ్రాయఁగినాఁడు
ధీరధీరమ్ముగా బయల్దేరినాఁడు.

తన కడగంటి చూపున వ్రేలు గరువమ్ము
    విరిసి చీఁకటి తావు పోలుచు నేమొ ?
తన వేఁడి నిట్టూర్పుఁ బ్రాఁగు సుమ్మను
    కొఱవిగాడుపు గొంటి గాలుపు నేమొ !
తన కరుణారసమ్మునఁ బొంగు దైన్యమ్ము
    పెనుబడుగ్ని సేదిరించు నేమొ ?
తన భావనోద్రేకమున చేఁగు క్రోధమ్ము
    మలిగిన సోదరగుల్గ్ర్యలుపు నేమొ ?
ప్రబల చండీశ తాండవోపద్రవంబు
మాని నిరంధ్రమైన కర్త్రశానలక్షిన్నై
ప్రతిపదమ్మునఁ గొమ్మన్న భావపథి
బీతుగోల్పక దాఁగుడు మూఁతలాడె.

బుద్ధరా జనుమానమునఁ జొచ్చెనేగాని
    పరమ విస్పష్టక పాత్రుఁ డితఁడు
కృపణుఁడైనను గొంకక మ్రింగె డింత దెలియక
    పెద్దకాలమ్ము గొల్పించుకొను నె ?

దొరలపుఁ గొంకిగా కరరే నడికిరేయి
సచివు లిక్రియఁ బూజ సలిపినారె ?
మతకక్షగూడు మర్మతులు పాలకులైనఁ
బాలిత ప్రజల కాపదలు పొదలు
పోని జేని యుప్పు పులుసు దిన్నందుల
కతని తోడి లోక మంద మనుచు
గూఢ చారు లెల్లఁ గొమ్మన్న వెనువెంట
నంటి నడచి రతని యింటి దనుక .

పిమ్మటన్ బుద్ధరాజు గృహమ్ము దఱిసి
అంచలంచల వార్త లందించినార
లంత విని యాగ్రహోదగ్రుఁడై యతండు
నేడుగాఁ జని పతికెన్నొ నూఱిపోసె .

కొమ్మన్న రాక కతని గృ
హమ్మున శివతాతి ప్రభృతు లత్యాసక్తిన్
గుమ్మము దెసఁ దిలకించుచుఁ
గొమ్మన్నన్ జూచి రెదురుకొని రని రార్యా ;

కాయా పండా మతినీ
పోయినపని రాచవారి పోకడ లెఱుఁగన్
మా యబ్బతరమ ! మాయకు
మాయం గల్పింపఁ దగునమాత్యులు దక్కన్.

ఆమందహాసలవ మే
దో మర్మ మ్మొగ్గడింప నున్నది రాజ్య
శ్రీమాటె మరచినారా;
స్వామిద్రోహ మ్మొనర్ప సాగిన దన్నన్.

ఏ నే మను సచివునకా
స్వాములు కేల్మోడ్చి చెప్పసాగిరి వేశ్యల్
సామేను నోసి యిచ్చినఁ
జై మెఱుఁగుల కాని మేలుపడ రక్కతనక.

బుద్ధరాజు గొంకభూపాలు నొప్పించి
దీని గుట్టుమట్టు "సేః" కలిసి
రేక మోవనీక రేచర్ల పేర్నిని
మూలమున సమస్తమును వెలార్చె.

అకసి వలపు గత్తె యమె పాపసాని
రచ్చకీడ్చి యొడలు వ్రచ్చినంత
పుణ్యారాలు తోడఁబుట్టు వృత్తాంతమ్మె
తప్పఁ గ్రుంక వెఱచి చెప్పె నొకట.

అప్పు డప్పుడ పిల్వనంపి రాజ్యశ్రీని
గ్రొవ్విదంబులను వాక్రువ్వ మనిరి
ఆమె "ససేమిరా" యన నుల్లకొట్టు వా
క్యము లాడిరంతఁబో కాన వెట్టి

రార దండలు వ్రేతు మని రాగ్రహించిరి
చెఱగొందు మనిరి హింసింతు మనిరి
అయినఁ గానిం డని యాకె విశ్వాసము సే
యఁగఁ దొంగపుం ద్రాట నడిచి తేళ్ల
గిల్లి పొడిపించి రూసర వెల్లి విడిచి
తొడలు పిడిచి రిఁకెన్నని నుడునఁగలము
బాధపడఁజాల కా బిడ పడితిఁ జెడితి
నని వచించిన దస్మదీయప్రవృత్తి.

కావున మిమ్ము బందెగొనఁగాఁ బ్రయతింతురు మీర లైనచోఁ.
దేవుఁడెఱుంగు మాగతులుతిన్నఁగనూళులాగానియూళ్లకుఁ
బోవలె బిచ్చమెత్తుగొనఁ బోయిన ధూర్తులుపుట్టనిత్తురా?
కావరుఁ జేలురాజ్యమున గౌరవభాజను లుండ నేర్తురే?

అని తంద్రాళువులై కను
కని సిల్చిన మంత్రి ముఖవికాసమ్మనసదై
మునిపంట గోరు గఱచుచుఁ
గనులింతై నుడివె నిర్వికారనిరూఢిన్.

ఆపె కతన మనకు నగడు ఘటిల్లిన
దింక నిట్టి గొడవ లెత్తఁ జనదు
చిత్తశుద్ధిలేని స్త్రీ లెందుఁ గొఱగారు
తనకునైన యెడరు మనకుఁగాదె.

ఇద్ధమతుల్ మ ఱేమి వచియింతురొ? ప్రాణముధారవోయసం
సిద్ధుఁడనైతి బ్రాహ్మణ విశిష్టత కోర్వక కత్తి దూయు దు
ర్బుద్ధుల దోర్చ్ఛిదన్ బరపు వ్యాజ్యుఁడు శ్రీవృథుశర్మగా కెవం
డిద్ధర నిట్టి త్యాగ మొనరించెను? తత్కృతి కంజలించెదన్.

శివతాతీ! మన మీ భూ
భువనమ్ముల నేలఁగలమె? పురుషార్థము లం
దెవఁడు కృతార్థతముండో
చివరకు నిహాపరము లతని చేతివ సుమ్మీ?

మీ రాదమఱచి మెలఁగరుఁ
డే రో జెట్టిదొ? సమస్త మెఱుఁగుదురైనన్
గ్రూరాత్ముల చే పడక ప్ర
చారము సాగింపుఁ డాంధ్ర జనపదములలో.

శివతాతి

శ్రీవారు చిచ్చుఱుకఁ డనఁ
గావలెనే కాని యింతకన్నన్ గలదా?
దేవా! యార్యమతస్థిర
సేవాతత్పరుల కెంత చేసినఁ జెడునే?

అడుగ మఱచితి దువ్వటమైన లేదె
త్రోవ నడిచిరె? మాకేమి తోఁచకున్న
దన్ననగి కొమ్మనామాత్యుఁ డున్న విషయ
మింత విడ కుగ్గడించె జనాంతికముగ.

కాంగలకార్యముల్ విషమకల్పనముల్ వికటాంధ్రాణనో
ద్యోగము స్వార్థసంగ్రహణాదనగా ఘనసన్నివిహారి పూర్వక
ర్త్మాగమ షట్ప శేషవిధానము నెచ్చి కరాత్రికిం జెప్పి మీరు వే
వేలం బురంబు పీనుంగులుపెన్నిట పట్ప్యము చక్కబెట్టెదన్.

ఆపవారిణ శాంతి సిద్ధాంతశ శపథ్యాగాముఖ జేర నే
మఃసద్గి ఘుము తింస్థస్థితి మనోవ్యాపారం మ్ములుచుం డా
తసి ప్రమాంగన్నుల ముండనాథ జనరి కస్నానము జేసిని
ల్చిన దంష్ట్రాపని జేపు తస్నుం పరిశ్రీ చీల్చి చెండాడదా!

ఆసీచుండిది లెస్ససేయక మతవ్యామోహ మెచ్చె నిజ
ప్రాణమ్ముల్ బలివెట్టి బౌద్ధులరహస్యమ్ముల్లం బట్టించె న
ద్దానిం దానుగ్రహింప నీక్రియంగుతంత్రా లెన్నియో పన్నె నే
మైన న్నేంటికి నొడ్డువట్టె భవితవ్యమ్మెట్లు సాధించునో ?

ఎవఁడైనన్ భువినుట్టిగట్టుకొని నూరేగండు రారాజులై
భువనమ్ముల్ తలక్రిందొనర్చిరంటయా! బొక్కెండుకూడింత గ
డ్డవినాడక్కన దేమిటందు మతప్రస్టల్ వోయినన్ వారి ధ
ర్మవిశేషమ్ములు మాలుచున్న నదులీమర్మమ్ము గుర్తింపరే!

ఏవో స్వార్థపరుల్ వచింతురది పోనీ దేవశాస్త్రమ్ముల్
మీవారన్నటు మాట నేరవు నరుల్ సృష్టించుకొన్నట్టి విం
దే వేళన్ బడిమాఱకుండవటు కాదే నిన్నివ్యత్యాసముల్
శాపీలుండ దిటుల్ వచించుకృతి నార్యావర్త మెగ్గాడదే!

తనకుంగూఁతుఁ జూడఁగోరఁగ నృపుఁ డౌద్ధత్యమ్ముఁ జూపండు ర
మ్మనుచున్ బొమ్మనుచున్ యథావిధి సమర్యాదమ్ముగాఁ బిల్చిని
చ్చిన సర్ధాసనమాత్ర బంధువుఁ గొల్చెన్ దన్నిటుల్ చూచు భూ
పున కాహా యీ చెడు సేఁత సామ్మదిని బొమ్మన్ గ్రుద్దువారుండరే?

తన ధర్మమ్మున కడ్డువచ్చు నెడ నింద్రశ్రేణమ్ము ముంగాలఁ ద
న్నినఁ గాదందురె? వానిసామ్ము దినుచున్ వేలార్చు యజ్ఞంబుహీ
నునకై నగ్గోజగాదమాత్యుఁడయి యందున్ రాజ్యచక్రమ్ముగై
కొనినట్టేట ను బుట్టి ముంచఁదలఁ చెన్ గొమ్మన్న సామాన్యుఁడే?

పొడికన్నుల్ వడి నిద్ర గూరఁ డనయంబున్ గొట్టు మిట్టాడులో
నుడుకున్ బట్టల కొత్తగిల్లుఁ బలుమారూహించు నుష్ణోగ్రతన్
మిడుకన్ తెప్పలనప్పళించుఁ బలుకుమ్మొల్ వోవఁగా నూఁజు న
ప్పుడ వీతేరఁ దొడంగె మందపవనంబుల్ గంధవాహంబులై.

పలుచని మేనిపై నొలసి బాలసమీరము హాయిగొల్పఁగా
నలసటదీఱి కన్నెలెఱుపై యొఱపెక్కిన మోముమీఁది దు
వ్వలువఁ దొమల్చి లేచి నిడువాలు బొమల్ సవరించి మీసముల్
మెలుచుచు వచ్చి గుమ్మము సమీపమునన్ నిలిచెన్నిరీహుఁడై.

తలుపుం దట్టిన సవ్వడిన్ విని సముత్సాహంబు రెట్టింప తె
క్కలు నట్టిట్టని దారహస్తగత లేఖం గాంచి విభ్రాంతుఁడై
వలకేలం గొని నిల్వు గాల్పఁ బన తద్వృత్తాంత రార్థంబు క
న్నులనల్లల్లఁ బఠించె నున్ హృదయతంత్రుల్ సాగి మార్మోఁగఁగన్

మరుమాటన్నది లేదు చిన్నవగ వున్మాదమ్ము సూచించె న
బ్బురముగా గాత్రావళిద్యుతుల్ పలుకరకంబుల్ భావనోద్రేకముల్
చుఱుకుం జూపులఁ బొంగిపొంగి మిసమి యచ్చొచ్చనిల్చి వీక్షించు న
య్యరవిందేక్షణ వాసనాంబుజము నిర్జరా యొనొక్కుమ్మడిన్.

రాజై సమ్రాట్టి ధర్మజ్ఞాని నైతుమా ?
ఉద్యమానల సెంత కోర్వారంటు
లోఁబడి "ముస్లి" నీతులఁ ద్రావుచుంటిమా ?
సాధింతుకంటె యెంత సాహసోక్తి
తమ సమ్మతినాటి పురము వీడరాదంచె
ఏలూరు మహారాజు దీక్షనమ్మె
పట్టి యాపలేండె బాష్పవిక్షోభములఁ
బడిరముత్రికి గాంభోలు బానిసీంద్రు

పిలుపు తగిలిన తోడనే నిలువుగాళ్లఁ
గొలువఁ బోవలెనంచె యెంత గొప్పతనము
నోరలుగా ? వారిఁ గొలువక జరుగ దింకఁ
గొట్టినొమ్మైన వేయండా గొంకరాజు.

చోళుల కాంక్షలు జోలిప్రవచరింపఁ
దన ప్రభుశక్తి కారణముగాదు
చాళుక్య మహారాష్ట్రయ లక్ష్మీశ్వర
సాక్షిగాఁ దన మంత్రశక్తిగాదు

వివిధసప్తాంగ ప్రవృద్ధికి తన సము
త్సాహశక్తి ప్రవర్తనముగాదు
గుండెపైఁ జెయి వేసికొని నిద్రఁగూరఁగా
దన బంధుబల విజృంభణముగాదు
గర్వితారాతి మత్తేభ ప్రకాశ
దీపనిర్వాపణోపాయ చిరత
మాత్మ మహిమానుభావ సంపత్తిమెఱచె
శుద్ధ బుద్ధావతారుఁడై చోళరాజు.

త్వరపడి పంచినాఁడె శివశాంతి పతాకను బౌద్ధవేషమున్
మఱవఁడుగా? దురాత్ము లిపుడా క్షమ నెన్నఁ బట్టుకొందురా?
వెరవుగలట్టి వేగరుల విశ్వసనీయుల నంపు మింతకీ
పుర మెడఁబాసి యుండుటని ప్రుచ్ఛోఁ దనంగన నాత్రమేర్పడన్.

పంచె నేగాని యుద్యానవనాంతరాన
శ్రీచైత్యశ్మములేల్ తెలియఁగలఁడె
తెలిసి తాఁజెప్పిన వలువు ప్రకారమ్ము
బౌద్ధవాటిక దగ్ధపఱుపగలఁడె
వఱచి నిర్భీతుఁడై బ్రాహ్మణ త్రైవర్ణ్యంబందు
నలవోకగా నెలకొలుపగలఁడె
కొలిపి తానిచటి కిమ్ములవచ్చి లమతము
కుక్ నిందె వాదమ్ము గూర్పఁగలఁడె

ఐన మాబాపనులు నమ్మరాని స్వాము
లంధ్రదేశమునన్ బౌద్ధులైన దేవ
రనుకొనుచుఁ గొమ్మనామాత్యుఁ డచటువాసెఁ
గార్యపర్యాకులత్వమ్ము గడలుకొనఁగ.

కొమ్మనపత్ని రోజు చిదిగో మరలుం డల బుద్ధరాజు తం
త్రమ్ము తెలియంగ శక్యమగునా శివతాతి రహస్యమార్గమ
ధ్యమ్మనయందుఁ బట్టఁబడె నంట తదర్ధ మసన్యసాధ్యయు
త్నమ్మొనరించి వచ్చితి సుధన్వుని బంపుఁడెటింగి వచ్చెదున్.

అనినన్ గొమ్మన కచ్చెరు
వనుమాన మనూన మాగ్రహము వొడమిన ము
క్కున వ్రే లక్కునఁ గే లిడి
వనిత కనున్ దీన దూనవదనుం డగుచున్.

చిక్కెటె? చిక్కెనేని తనశిష్యులతోడనె వెఱ్ఱిబావఁడా
దిక్కున కేగరాదని పదింబదిగాఁ జెవిగొట్టి చెప్పితిన్
మొక్కలు లేమిసేయ దీఁక మూడిన దెల్లర కైననేమి? నా
ముక్కున నావిగల్గిన సమూలముగా నశియింత్రు శాత్రవుల్.

ఏమే మొనరించితివో
మోమోడక తెల్పుమిందు మూలమ్మున మ
త్కామిత సిద్ధి ఘటిల్లునొ?
భూములు గీములను విడిచి పోవఁగ వలెనో!

మిన్నాగ సేతువు చేసిన
వెన్నుఁడునై యిబ్బాసియు రింతులు ప్రత్యు
త్పన్నాంగాంబులందు నొసన్నన్
మిన్నే నాకేంబు చేసి మెప్పించవటంచే ?

కౌష్ణసాహిత్య

మీరంత గూర వెంపుల
వారాశిసింహాసను విందు వదియున్ మీమో
మూసిన్ఫ్రు నాకెల నగ్గం
పై రిహీ చెడిఁ బ్రొద్దుపొడిచిన దెఉంగరాకో !

రా రంభిని నాథుని చెవిఁ
జేరి సమస్తమ్ము తెలియఁ జెప్పిన దుదయ
శ్రీరమ్యముపై తనముఖ
నీరజములు మందహాస నిభృతములయ్యెన్.

ప్రారంభ భాసమండల
మారూఢప్రాగ్దిశాచలాగ్రతటంబై
నీ రెండగాసి బంధూ
కారుణ ధారణికిఁ జెలువ మాపాదించెన్.

అలుగురాజు

సప్తమ ఖండము

చందవోలున కెడదవ్వానందుఁ బట్టు
వడిన శివతాతి ప్రభృతుల భటకదంబ
మార్య మర్యాద వాటింప కడఁచి తెచ్చు
చున్న మొఱవెట్టి రిట్టు లయ్యుర్వి సురులు.

ఓరన్న! యూరూర నుంఛవృత్తిఁ జరించు
నిఱుపేదలం బట్టు పఱుపఁ జన్నె?
నిన్న మొన్నటి నుండి నిట్టుపాసంబుంటి
మాఁకటి మొగము లింతరయ రాదె?
మా తెల్వి కొక రాచమంతనాలా? యథా
ర్థం బంటి మీా జన్నిదములతోడు
వినరేల? మీా కడుపునఁ బుట్టువారము
పుణ్యా ముండును వీడ్చి పుచ్చుఁ డివ్వి

హాస్తములు గావు కాళ్లందు మయ్యలార!
తెలియరో "బ్రాహ్మణో మమ దేవతా" యం
టన్న సూక్తి కలిప్రతాపాతిశయము
కతన మాబోంట్ల కిట్టి దుర్గతి ఘటిల్లె.

అల వింధ్యగర్వ మదాపహారి చరిత్ర
మఱుమాత్ర విన్నమా కలుగఁ డెవఁడు
నిక్షత్త్రి మొనరించె నే జగమ్మెబ్బలు
వాఁడిమి కోడ కెవ్వాఁడు బ్రదికె
అఱకాలి కంటివాఁ డలుగఁ డల్గినవాఁడె
పాలు పేద కుండునే భూతధాత్రి
తన పేరఁ బృథ్వి వాల్చినఁ బొంగని ఘనుండు
తెకతేర విడువక దిక్కు గలదె?

వంశమర్యాద లెఱుఁగని వారి ప్రోలఁ
దడవ నేటికి మా పూర్వ దర్ప మనుచు
నుద్ధతులు కొంద ఱాడిన నొడిసి పొడిచి
రోజ చెడ బిట్టు కెరలించి రాజభటులు.

కుమ్మె సుద్దు లాడుకొను చిరువాఁగులు
రాజధాని ప్రాంతరమ్మె చేరి
మార్గ మధ్యఁ బొదలు మాకందవనిలోని
జనుల కలకలమ్మె వినిరి చనిరి.

విన్న దొక్కటి ప్రజ చెప్పుకొనిన దొకటి
సరిగ వినలేరు ముందుకు సాగలేరు
రంతలో నలబల మెక్కుడై కలంగు
నీటి గుంపున కుబలాట మెంతొ చెప్ప !

తలఁదూర్చఁజూతు రదల్చువారి నెవ్వ
రలవి దప్పిన వెనుకంజ వేయ
గొండ్డొరు మెడలపై కుంకి వీక్షింతురు
గుదికాళ్ల నెఱుపటు క్రొత్త వింతగను
గోపికా లేవ వా రొదిగి పొంచ్యుండు చూ
పందినవారు [illegible]
తెలవార్చుకొనె [illegible] పాలఁ [illegible]
[illegible] ప్రాణాల [illegible]
చెడిన యువతిపాలఁ [illegible] చెప్ప లేరు
పాప మన రాము పొందని పలికి [illegible]
నోటి కొకమాట ? పాప మూ [illegible] గూర్చి
జిహ్వాకసరూప నెన్నొన్ని చెప్పుకొనిరి.

భటు లుబలాటమెక్కుడయి బ్రాహ్మణహస్తములూఁదిపట్టి మో
మటునిటుఁద్రిప్పకొక్కఁడు మొగి నాటియుచుండ్రి [illegible] దేకచిత్తు లే
దెటు ఘటియిల్లెనో ? తెలియదింతటిలోన జనప్రవాహము
త్కటమయినట్లఁద్రొక్కుకొనఁగాఁ బిసువీఁకులుసంఘటిల్లినన్

తెలిపికిఁ జని రక్షకభటు
లరసిరో? లేదో? వదింక హస్తగతులు మా
కరములు నట్టైన దేలా
సరిసరి? యేనాఁటి మిత్రసత్తములయ్యా!

విభుఁడు రోడిగములకున్
బడఁతులు లభియింపలేదె? పాపపుసొమ్ముల్
పొడిచేసెడి గాక ఇవిఏడి
చెడఁ వేఁతల నోటకిల్లు చేసినవగచే?

అని విభ్రాంతమానసుఁడై భటు లక్ష్మయ క్రోధవిస్ఫారితాననదృశుఁడై పరికించి రక్తసిక్త ముఖ భ్రూభంగ రేఖా విజృంభణముల్ చూపరి మాటిమాటికి కథాస్పందమ్ము గావించి రుస్సని పట్టూర్ప్రారి పండ్లనుగీఁటెరి దుర్వార్తాలాపముల్ పల్కుచున్.

అనలన్ దరిస్పెనదిస్సు వారెవరు? బాహాబాహిఁ బోరాడఁగాఁ లవసేవన్ కానుకంజ నీరస జనుల్ తద్విప్రలాపార్భటీ విసరమ్ముల్ విని నాకలోక్రమములపై వ్రేల్మోఁపి కొంచుండిరింతవకాశమ్ము లభింపనేమి? భటు లుద్దాడింప రం దొక్కనిన్.

ఆపై నించుక కార్యశేషమయి నెయ్యంబార నో యయ్యలారా! పాపాత్ములు మోసపుచ్చిరిఁక మా ప్రాణమ్ములున్ దక్కవేదో పట్టింపుఁడ కంటి మాటిగొన రాద్యల్ రాజవిద్రోహులన్ సైపంబో చెపసేయ కింపలి రహస్యమ్మింత వాక్రువ్వరే?

కడుపుం గక్కుటికిఁ దపింతుము నమస్కారమ్ము గావింతుమా
చెడుగుల్ వోయిన జాడలన్నడువరే జీవమ్ములన్నిల్పరే?
పిడివాదమ్ము లొనర్పకుండని భటుల్ వేర్వేరఁ బ్రార్థించినన్
దుడుకుల్ తుందుడుకుల్ వచింతురు హసింతుర్ తంత్రవిక్రాంతులై.

ఈ వాగ్వాదము లేలా?
భూవరుఁడే తెల్పఁగలఁడు పోదమని భటులు
చ్చావచ వచనంబుల వా
రేవెసఁ జెనఁగినను విడువ కేగిరి పురికిన్.

బంధితులేగు రప్పట్టున మూఁగురు
కంచె కొక్కరుగఁ దప్పించుకొనిరి
ఘటకుఁడు శివతాతి కన్నెఱంగి యమాత్యు
నర్థాంగి పంపిన యంబరాదు
లను దాల్చి యాఁడుకట్టున కొప్పిదముఁ గూర్చి
నడతోడఁ గన్నులు జడిగొనంగ
ముడివీడ పైఁటవీడ్వడ మిట్టబొమ్మను
ముంజేత నూరక మోఁదుకొనుచు
గుంపుఁ జొఱఁబారి యక్కలా? గొంకరాజు
నేలుబడి నింతవడితి వేమే యనాథ
లిలు బయలుదేఱుటే పాప మీలువుడిపి
చక్కఁడఁచుచుందు రింత కీశ్వరుఁడు గలఁడె?

అని దుఃఖాబ్ధి నిమగ్నయైనటుల హాహాకార దీనాననం
బున నచ్చోటికి నేగి చూపఱ సముద్భ్రాంతాద్భుతశ్రీకమై
కనుచుండ న్నయనాంచలంబులఁ బటాగ్రంబొత్తి యెల్గెత్తిబో
రున నేడ్చెన్ మగబింకముట్టిపడు సూర్యుంగాడ్పులుద్దాడఁగన్.

ఈ శోక దేవత యెవరయా పాపము
　కడు దీనముగ వాలు గరఁగ నేడ్చె
పొలఁతు లిర్వురు నక్క సెలియండ్రు గావలెఁ
　గాక తక్కిన నిట్టి శోక మున్నె?
త్రాణ చెడ్డది గాని ప్రాణభయమ్మ లే
　దింత కాపె యదృష్టవంతురాలు
ఏమట్టు? యొంటి నెం దేగుచుంటిరి దొంగ
　తోడు బోతను బుద్ధి దోఁపలేదె?
దగర లైన నేమి? మగతోడునం బోరె
కట్టలేక చన్న గొట్టె గఱచు
నెంత పితవకాల మిన్నాళ్ళవలెఁ గాదు
ప్రజకుఁ గంటి పిచ్చ బలిసిపోయె.

మొగము ఱేప టగ్గి తగిల ముచ్చముడింగెఁ
జెట్టు నీడకేనిఁ జేర్పరమ్మ!
పిడచగట్టె నోరు తడిగుడ్డ పిడుచుఁడు
తెలివిసేరు ననుచుఁ బలుకు రనుడు.

నలువురు పట్టుపట్టఁగని వారలు పట్టి చెట్టెగించ కే
పొంగఁతుక తేలుచుఁ బులుకు పుల్కనఁగన్గొని కంటికెంట నీ
రొలికిన దామెపైన పడి యుష్ణలికించెడు వ్యక్తి పాము ని
ప్పొల మెడఁబాపి పుణ్యాను నఁబొంకని దీసతదోఁప బల్కినన్

పెక్కురు జాలిగూరి తపభీష్టముఁజొప్పున ముందలూరి కా
దిక్కు నడించిపోయిరిఁకఁ దేఁటుటో? ఘాటుటో? దేవుఁడన్న వాఁ
డొక్కఁడెయుంగు మా కవితకున్న బలంబుపయోగ పెట్టిసన్
దెక్కలికాండ్ర పన్ను గడ తేలునె? యూహకుమించె వంచనల్.

పకపకనవ్వుకొం చొకరిపై నొక యూరక నొడ్డగిల్లు చీ
మొకములఁటయ్యొ బాపనుల మోసములన్ గమనించు వారఁటం
చెకసెకమాడుకొంచుఁ దమకించుచు వేసము లిట్టె మార్చుకొం
చొకరొకరెచ్చరించుకొను చూడనిఁ బాడి యదీచి దిక్కుగన్.

ఈ విషయమ్ము పొక్కిన యదిబ్బడిముబ్బడిగాఁ బురమ్ములో
భూవరుఁ డంతు తేల్చుఁడనిపుచ్చె భటాగ్రణులన్ క్షణమ్ములో
ద్రోవకు మూపు రేసి వలఁతుల్ భటు లేగిరి మూల మూలలన్
దేవిరి పాంథలోకము నదేపని గోఁజిరి దిట్టు లుండఁగన్.

శివతాతి ముందునడచుచు
నవునోయి! సుధన్వ! వింటి మది గోడలకున్
జెవులుండు నంద్రు మెల్లఁగ
వివరింపుము జరిగినట్టి విధమెట్టిదియో?

సుధన్వుఁడు

ఆనడికి రేయి మంత్రి శర్మ
శాన ప్రదేశమున కొంటెజనఁగా రాజ్య
శ్రీని విడిపించు తలఁపున
నేసున్ దత్సతియు నింత నెఱపితి మన్నా !

శివతాతి

బంధించిన దెఱఁగను బరి
పంథులు మన గుట్టు దెలిసు బాధించినటుల్
బంధులె నేరుగ ధనలో
భాంధతఁ దనుఁబట్టి యిచ్చినట్టుల విందున్ .

సుధన్వుఁడు

అవు నవు సింత వట్టయిన దావల సర్వమెఱుంగఁగోరి భూ
ధవుఁడును,బుద్ధరాజు బహుధాపొరిపుచ్చియు భూగృహమ్మునం
దెవరి కెఱుఁగ నీకునిచి రెల్లి యథార్థము దేల్చి కొట్టునన్
దవులుతు రన్నవార్త విని తల్లడ మందితి మా నిశీధినిన్ .

వెలలితి నేలమాళిగ వివిక్త ప్రదేశములందుఁ బొంచితిన్
వలువు నెఱింగితిన్ భటుల వర్తనముల్ గమనించితిన్ బ్రసు
ప్తులపయి మచ్చుఁ జల్లితిఁ బ్రబుద్ధుఁడు వృద్ధుఁడొకం డెదిర్చినన్
మొల పిడిబాఁకునన్ బొడిచి మొత్తితి నెత్తళివట్టి దాఁటితిన్ .

ఆయెడ గబ్బిగీమగు బుయారమునం దొకమూ ఉషూలఁ బ
ద్మాయతపత్రనేత్ర హృదయవ్యథతో భవితవ్యగాథతో
మూయదుకన్నుత్రిప్పదిటుమోమిఁక నెంతనిమొత్తుకొందువా
తాయనసంస్థితుండనయి తద్గతవృత్తము లుగ్గడించితిన్.

చివర కెదో సరిదాఁకిన
నెవరది యని జాలిగదుర నేడ్చిన దువిదా!
పొవిలెద వెందుల కన నుడి
కవిలిక గుర్తించి జాలకము దగ్గఱినన్.

జరిగినది జరుగనున్నది
వివరించితిఁ దత్ క్షణంబ వెలలు నుపాయం
బవసర మంటిని నుభయుల
కెవరికి వైదొలఁగు వివర మేర్పడకున్నన్.

ఊహదక్కి కప్పు నూటాడఁ బొడిచితి
బీటవాఱి యింత పెణకవిఱుగ
సందుఁ జొచ్చి మఱొక శ్వభ్రమార్గమ్మునఁ
జేఁదుకొంటి నామెఁ జెఱఁగుపట్టి.

బైటఁబడితి ముపరి భాగాయుధాగార
గర్భగోళ మొండు గడువవలయు
ముప్పుదెలిసి వేషములు మార్చుకొని లోన
సణగి రద్ది చేయ సాగినాము.

ఆయుధాగార పాలకుఁ డలఁతఁగూరి
కసరి మూషికబుద్ధి మ్రూఁగన్నువెట్టెఁ
గాని యీలజడికతనఁ జీకాకువొడమి
అమ్ముబలె వచ్చి తత్కవాటమ్ము దెఱచె.

అసిపిల్లా! యనివృద్ధుఁడున్ బెనఁగినట్లాయమ్మయున్ నేనయో
పసిదానన్ దలిదండ్రు లర్థమునకై ప్రాల్మాలి యిన్నీచుతో
మసలన్ బంపిరి మ్రొక్కదైవమును నోమం జుట్టముల్లేని నా
రసికత్వమ్మున కాససేయఁగల జాగస్వాము లింకుందురా?

నన్ను బోనివారు చిన్ని కూఁతులు లేరె?
ఆఁడుతోడు లేదె? యాలు లేదె?
వీడు పొమ్మఁటన్నఁ గాదు రమ్మనుచుండె
సిగ్గు సెరము లేదె? జీవితముకు.

"అసె" చాలింపు మొయారి భామవని రాజ్యశ్రీ ననుంబట్టి యొ
క్కసిఁ బై కుంకిన భీతచిత్తబలె నయ్యో కావ వేయంచు గు
ట్టసియాడన్ దనకాళ్లువట్టితి నగారాధ్యక్షుఁ డస్మన్మనో
వ్యసనమ్మున్ గని తన్నుఁ బూరుషునిగాభావించి సక్రోధుఁడై.

ఏరా వీరబలా! పరాంగనలతో నిట్లాఁటిఁ గ్రీడించు వ్యా
పార మ్మెన్నఁడు నేర్చుకొంటివి జరాభారమ్ము పైకొన్న దీ
కారాగారము గాచుచుంటి వదియుంగా కిల్లునిల్లాలు పే
రూరుంగల్గిన వాఁడవీక్రియకు నుద్యోగింతువా? ధూర్తుఁడా!

రారమ్మని మెడఁబట్టి బ
జారునకుం గేఁటి నన్నుఁ జననీక ముఖ
ద్వారము బంధించి వెసం
జేరి పదింబదిగ వలపు చిలుకం బలుకన్ .

ఎవ్వరు లేరని నగచితి
విన్వేఁడఁగెట దొరకె నీకు నితనికి నెంతో
దవ్వుగదె? పకులు విన్నన్
నవ్వరె? సరిదాఁకెఁగాని నా యెదురెదురన్ .

మాటవరుస కందు మనసింత గలిసిన
క్రొత్త సేయ వెన్ని కోర్కెలున్నఁ
బాలఁతి తూఁగి రాదు పురుషుండు మునుపడ
వలయుఁగాని చేయి గలుపు వేళ .

వలపుగంధ మెపుడు వాసింపవలెఁగాని
ధనమదెల్ల శాశ్వతమ్ముగాదు
పరువ మొలుకువాని పచ్చికాటూఅని
చిట్టకములఁ దృప్తి చెందవలయు .

ఒంటిగానఁ గొంచె ముత్సాహ పడుచుంటి
నీకుమాత్ర మెంతొ కాఁక లేదె ?
అన్యు లింతసైప రాము త్రైమంత మా
టూడిపడిన దనుక నోర్చుకొందు.

చల్లగాలి కలరి జాబిల్లి వెన్నెల
ఝల్లసిల్లి తలఁపు లుప్పతిల్లెఁ
దేటిచూంచు కొలఁదిఁ దీయని తలఁపులు
పొలసి నరములన్ని సలుపు పుట్టె.

అని మెల్లమెల్ల డాయం
జనుదెంచి రసాతిరేక సంజనిత కళా
వినిహత విషయాంతరుఁడై
చనుమొనల స్పృశింపఁగేలు సారించునెడన్.

ఎక్కడలేని కోప ముదయించిన దేమనుకొన్న నేమగున్
బక్కగుఁ గాక తాను కటిబంధ నివేశిత శాతఖడ్గుఁ డా
వెక్కసపాటు దక్కి యటు వెట్టితి మోమతఁ డుగ్రకోపనుం
డెక్కతమో సహించె మఱఁజేచిన నీశ్వరుఁడుక్కడక్కఁడా?

తా నపుడు పడ్డ విరహవేదనల పెల్లు
నన్నుఁ బఱిచిన వాకకొన్ని విన్నయెడల
నవ్వులే గాదు పలుచోట్లఁ ద్రవ్వెదనుచుఁ
దప్పఁ గ్రుంకు నెడన్ శివతాతి నగుచు.

ఆ బిడకు వృద్ధవేష మెట్లలవరించి
తీవు సరె? యన్న నీ తెల్వి యిట్టి దగునె
మొదట నాచేతఁ గెడసిన ముదుకఁ డింత
కయ్యానని యొయ్యన సుధన్వుఁ డపహాసించె.

ఆపయి నేమి ఘటిల్లెనో ?
దాఁపకు మన నతని కను సుధన్యుఁ డసాధ్యుం
డా పలుగాకి మనోజ
వ్యాపారాసక్తి నిట్టు లను వినతుండై .

చూతువుగా జేవు శుద్ధాంత మట్లు నీ
యొడలెల్ల బంగార మొప్పుకొనవె !
విందువుగా వీడు వీడెల్ల రేపాడి
కొలిచి మెప్పించెడు పలుకుబడులు
పొందెదుగా పూటపూటకు నొకవింత
పొలుపుగు లెక్కెడు రాజభోగములను
మమతఁ గూరెదవుగా మన్మనోవీథికా
ధగధగాయిత మాన్మథ ధ్వజంబు
పలు పలుకు లేల? నీవచ్చి వలపుతోడు
వల్లమాలిన నా మనోవాంఛతోడు
వరుసగలిపెదు కామదైవతముతోడు
పొలఁతి నీతోడు పచ్చకర్పూర మనవె.

అనిన మొగమునఁ జిఱునగ వంకురింపఁ
గరము లల్లార్చి మెటికలు విఱిచినాఁడ
వలపుకాఁడుబ్బి తబ్బిబ్బుపడి వికార
భావమై చిత్రిమెఱయ నిప్పగిదిఁబలుకు .

నిలుపోపినం జాలుఁ దొలిమలివలపున
　　కడఁగిన మదన దేవుఁడు చివుర్చు
చేపట్టినంజాలుఁ జెమరుక స్తూరినామ
　　ముంకువుగాఁ గళ లుప్పతిల్లు
మేల్పడినంజాలు మేలంపుమయివడి
　　లేఁత వెన్నెల పుక్కిలింతలగును
పలుకరించినఁ జాలుఁ బల్లవాధరమునం
　　దోలాడు నమృతమ్ము జాలువాఱు
సమ్మతించినఁ జాలు "నా సామిరంగ"
అడు గడుగునందుఁ జిట్టంటు లవఘళించు
నాస లున్నవి యావంతైన పిదప
లోలలోచన! నిన్నాత్మ నోలగింతు.

తేటి చూడు మనక ముఖదీప్తి లోలయ
నంటి నో వన్నెకాఁడ! ఖడ్గాదిసాధ
నోత్కరము వెలి పుట్టించుచున్న దెడసి
ముద్దుసేయు మఁటన్న సమ్మోద మందె.

వెఱ్ఱిబాగులవాని వేస మింకే మందు
　　నంగజోన్మాద మిట్లార్చునేమొ?
నా చెప్పినట్టు లొనర్చినాఁడొసపరి
　　చిన్నె లట్టిట్లెన్నొ చేసినాఁడు

గ్రుడ్డి వెన్నెల నొప్పుకొన కున్న 'మందువా
తఱిపి చీఁకటి "క్రిస్టై" తార్చినాఁడు
నిలువెల్లఁ దడవి వెల్వాలఁ బోవుచో పిల్ల!
ఆఁడు పోడిమి మచ్చుకైన లేదె!

మాచకమ్మ వఁటే పైకిమాత్ర ముంటి
వితవు గావెందులకని చీత్కృత మొనర్చ
నపుడ వెలికిలఁ బడఁ దన్ని యడఁచి నోట
గుడ్డలం గ్రుక్కి మోఁకాటఁ గ్రుమ్మినాఁడ.

గుటగుట లాడుచున్ నుసులు కొం చరగన్నుల నీరు దేర న
క్కుటిలుఁడు కేలు మోడ్చె నిదిగో బయలుబ్బిన మచ్చరిత్ర నీ
వుటమఱునంచుఁబల్కి పయిపుట్టమునన్ గుదిత్రోసిసమ్మదో
త్కటమతినై గడెల్ విఱుగఁదన్ని బయల్పడ నుద్యమించితిన్.

అంచలనిల్చి నాకయి ప్రయత్నమొనర్చు పడంతి యుత్తరీ
యాంచలమొందుకుడ్యశిఖరాగ్రమునన్ దిగఁజార్చెనింతయుం
గాంచి గ్రహించి తత్పటముఖమ్మున వెల్వడితిన్ మ జేమిలే
దించుక తప్పిచన్న వచియించెడివే క్షణిక ప్రమాదముల్.

ఆమె మొగమింతయయ్యె నో రడఁచుకొనుచు
నౌనులే వానివేష మత్యవసరంబు
కడపఁ జొఱఁబాఱు వఱకెన్ని గడపవలెనో ?
దోర్చి తేరుగదా ? తన దుస్తులన్న.

సుధన్వుఁడు

అంతపాపంబు పగవారికైన వలవ
దతనిబలె నుంటినా? "తప్పకతనితాత
మగనిబలె నుంటివని" యాకె నగిన నేను
నీవు తక్కువ దిన్న దిం దేమి గలదు?

ఆ ముదిపెద్దకే నీవను
నాపు విభేదమ్ము దక్క నలువగు హంగుల్
మోమున వ్రేలెడుఁబోనీ?
నా మనవిం జేసి వంగి నడునడు మింకన్.

అని హాస్యోక్తుల నేగుదెంచు మము నయ్యోద్వారసంరక్షకుల్
గని యీ యయ్యలు గారుదప్పినను నింకన్ బచ్చిపోవన్న దీ
తనికిన్ దారుపురాఁడు వీరబలుఁ డీద్వంద్వంబు రేలచ్చి వో
సిన యాఁబోతుల మాడ్కి ద్రిమ్మరు నిసీ సిగ్గేల లేకుండెనో?

లీలాకేళికిఁ బిల్లగుఱ్ఱముల వోలెన్ దాఁచుచున్నారు నేఁ
డాలోకింప రిటేదో? నూతన మృగంబై యుండు నయ్యామిషం
బాలుం బిడ్డలఁ జూడ కిట్లు మదనవ్యాపారముల్ సల్పు వా
రీతాల్యమ్మునఁ గ్రుంగిక్రుంగి గెదరుపోనిండొ చ్చెమా? పా చ్చెమా?

మిండత కాకో పోకో?
పండో కలకండో? తేరఁ బంచెద రీనాఁ
డొం డేమి తలఁప కేగెద
రుండీలకో? యయ్యలింత కువిదల కొఱకో?

ఎచ్చటి జాబిల మబ్బా!
ఎచ్చోటం కదసమాను నాటినే పసిపుప్పన్
ద్రుమమ్ములో ? మండల కొఱకున్
దప్పిదెస వారో ? జంటంతను లేమొఱుఁగున్ .

పసి సివాగక పొమ్మని
కసరుచు నిన్నని యదల్చి కాఁకలి కాంక్షన్
ముసి ముసి నవ్వుల నూరుపు
లసియాడఁగ మోసపుచ్చి యరిగితి మవలన్ .

చీమ చిటుకుమన్నఁ జీకాకు వడితిమి
ఆడుగు నేలమోపి నడచి నాము
బెదరు చూపు లదురు హృదయమ్ము లప్పగా
బాటఁబట్టి పైటఁబడితి మెట్లొ !

కొమ్మైన మంత్రి గృహావర
ణమ్మైడ సొచ్చితిమొ లేదొ ? నను రాజ్యశ్రీ
నిమ్ములకుఁ దోడి తెచ్చుచుఁ
గొమ్మైన సతి విమలు మూడుకొన వాక్రుచ్చెన్.

తోడన రాజ్యశ్రీ నట
వీడిచి తద్రూప వేష విభవ మెసంగన్
వీ డెడలి వచ్చి మీకొఱ
కీడ నురింబడితి నవల నీ వెఱిఁగిన దే !

శివతాతి :--
నిన్నిచట కంచి కొండఱ నేఁడు పలుల
సమ్మె దప్పింపఁగాఁ జెప్ప నా మంత్రిపునికిఁ
దగ్గఱిల్లాలు గాఁవున నొప్పిచుండెఁ
గొమ్మ నావలె సైర్యంధ్రికీ బాధకాటువులను.
సరికాని! భాగ్యహీనే
వెరవునఁ గొలఁ బాలినావా! వివరింపుము ముం
దర నమగఁ దలఁచి మఱచితి
వినుమను ప్రజ్ఞా విశేష నిధి సుధన్వా!

సుధన్వుఁడు
నా మొగ మే నెమెఱుఁగుదు
శ్రీమతి కొమ్మన్నపత్ని సెప్పిన దెల్లన్
తామక చేసితి నా బిడ
నూ మొన గుంద్రాతిఁ దఱుఁగునుఁ శివతాతీ!

వినుమండుఁ జొచ్చిన విధ మభివర్ణింతు
నలవృద్ధ నల్లన కర్థ మొసఁగి
అసురసంధ్యకు మామకన్న మన్చుటమాన్చి
కను-వేఁకటికిఁ జేరఁబనిచి వాని
సచివునింటన్ దాఁచి గరసాన్నపాత్రమేఁ
గైకొని ముడసరి కడకు నేగి
పురుగుమట్టిన దల్లుఁ డొరగినాఁడని బొంకి
తప్పించుకించు కోదార్చి తేర్చి

మఱలి వచ్చువేళ సురిఁగి బుయ్యారమం
దొక్క మూఁఱుమూల నొదిగియుంటి
నవలఁ బూసగ్రుచ్చినట్లంత వినిచితి
నద్భుతావహమ్ములచటి కథలు.

పెడఁగులు రాజ్యశ్రీకై
పడిపడి వెదకింతు రామె పట్టణమం దె
య్యెడ లేదని తెలిసినదిఁక
నడపెడి కథ దుఃఖభాజనం బనిపించున్.

సన్నని తలయే రొదవెన్
వెన్నునఁ జలిచెమట వొడమె వేఁకి జనించెన్
మొన్నటినుండియు నిద్దుర
కన్నోఁచను సేద దేర్చుకొని చనవలయున్.

అని కుంట గట్టుడగఱి
కన దాతపవహ్నికీలఁ [illegible] తెఱలు నీ
టను గ్రుంక నెఱచి నికటా
వనిఁ బొల్చెడు మఱ్ఱినీడ వ్రాల్చిరి తనువుల్.

ఆతప తాప తప్త హృదయమ్ములన నూర్చు జలాశయోర్మికా
వాత మరుత్పరంపరలు పాంథతనూరుహ ఘర్మవారి సం
ఘాత మలీమ్లుచంబు లరగన్నులు మోడ్చినవారిపై సము
ద్ధూత పటాంచలంబులయి తూఁగిన వ్రాడల నీలినీడలన్.

అలసటఁదోఁగి మూవ్వురు భటాగ్రణు లచ్చటి కేగుదెంచి వా
రలఁగని యుబ్బురంపడి పరస్పర హాస ముఖావలోక నా
కలనఁ దదీయరూపము లెగాదిగఁజూచి శ్రమప్రసుప్తులన్
మలుఁగులు దట్టిలేపి రనుమానపరీవృతచిత్తవృత్తులై.

లేపినతోడ నుల్కిపడిలేచి ముఖాముఖి నుగ్రకోప సం
దీపితవక్త్రులంగని యుదీర్ణవిజృంభణముల్ ఘటిల్లగాఁ
జూపొక తూపుగానలిగి చూచి సముత్థితులందు రేమయా!
ఓపిక దక్కికూర్కు మము నూరక లేపితి రేమిగావలెన్.

అనుచుఁ దదాస్యవైఖరుల నారసి వాసనపట్టి నేర్పరుల్
గనుకఁ దదీయనామములు గ్రామము లెచ్చటికేగుచున్న దిం
దనుక నెటన్ వసించినది? తమ్మిటు లేపిన దెల్లఁ బూసగ్రు
చ్చిన క్రియనడ్గుచున్నఁ బ్రహసించుచు వారిటులందు రౌనయా?

మీ పేరూరులుముందుఁ దేల్పుఁడటుపై మేమున్న దున్నట్లుమా
''సోపల్'' చెప్పెదమన్న వీరనిరి మీచొప్పింత కన్వేషణ
వ్యాపారమ్మగఁ దోఁచుచున్నది రహస్యంబేది యెట్లుండినన్
మీపై మాకనుమాన ముప్పతిలుచుండెన్ రండురండీడకున్.

తల పైపాగఁ దొలంచుఁ డున్నత మురస్థానమ్మదే దేది?మీ
సలుకట్టించితి రేయఁటన్న నోహో హో?చాలున్ సమీక్షార్థముల్
నిలువెల్లన్ గమనింప నెంచితిరిగానీ మీరు కాన్పింప రెం
దులకంచున్ భటులాడఁగా నవయవాదుల్ సూపి రీవంచకుల్.

ఎవ్వరు పంపిరన్న భటు లెందులకీ వ్యపలాపమంచు వా
క్రువ్వఁ దొడంగి వీరు మనముం గడుఁగూర్చెడు బుద్ధరాజు గా
కెవ్వరు పంతురంచు వచియించుచు నింతకు నంతుపట్ట రా
జవ్వను లెందుఁబోయిరో? కెసల్ దెగిపాఱిరి నల్లపూసలై.

మాచను దిక్కు రాకుఁ డటుమార్గమునట్టుఁడు మచ్చుకై నను౯
జూచితి నన్నవాఁడొకఁడుచొప్పడఁడెంతో నికృష్ట వృత్తిమైఁ
దోఁచియుఁ దోఁపకిట్లు పలుఁద్రోవలు పట్టితిమంచు వీరు వా
''రాచటు'' వాసి రిందలి యథార్థమమాయికు లేమెఱింగెడి౯.

కట్ట డిగ్గు సుధన్ముని గౌఁగిలించి
ప్రాంత చుట్టాలమని శివతాతి నవ్వె
నాతఁడా నర్మగర్భవాక్యార్థ మెఱిఁగి
కొంతపడి మెల్లఁగా గుసగుసలు వోయె.

స్వీకృతి

దైవ సృష్టములు ప్రపంచమున నెన్నఁటికిఁ బడి మాఱవు. కాని మానవ సృష్టములలోను శాశ్వతమైనవి కొన్ని గలవు. వానిలో మొట్టమొదటిది కావ్యసృష్టి. అట్టి కావ్యజగత్తులోఁ బ్రథమపీఠ మలంకరించిన రాజరాజాదు లజరులు నమరులునునై వన్నెకెక్కిరి. వారి యడుగుజాడలు నచ్చిన నేను సప్త సంతానములలోఁ బ్రథమగణ్యమగు కృతి నందుకొన నుత్సాహపడితిని.

ఇందులకుఁగాఁ దద న్వేషణార్థము గొంతకాలము జరిగినది. అయినను నాంధ్రావనిలోఁ బేరెన్నికగన్న కవిబ్రహ్మగారి కృతి స్వీకరించుభాగ్యమబ్బి నందుల కెంతో యదృష్టవంతుఁడ నని మురియుచుంటిని.

పలనాడు మా గుంటూరిమండల వీరగాథలకు గుండెకాయవంటిది. ఇందలి కథావస్తు వదే యగుటచేతను, విశేషించి క్షాత్రసంబంధి గాథయగుటచేతను మహాభారత కథల మఱపించి పచ్చిరక్తము చిప్పిలఁజేయు వస్తువగుటచేతను కథకుల ద్వారా చిననాటనుండి యీగాథ విని విని ఆ వీరదేవుల యందు మక్కువ గలవాఁడ నగుటచేతను నిమ్మహాకృతికిఁ బతిత్వ మంగీకరించి, జన్మ సఫలత చేకూర్చుకొంటిని.

"కవిబ్రహ్మ" గారు తెలుఁగు వెలుఁగునకుఁగా నిలువెల్లను ధారవోసి కన్న యీ మహాకృతికన్యను స్వీకరించి నందులకుఁ దత్కృషికిఁ బ్రతిఫలముగాఁ దగిన దోహదము చేయఁజాలకున్నను యథాశక్తి యథోచితభక్తిని నిమ్మహాకవిని సత్కరించు భాగ్య మబ్బినందుల కెంతయు ధన్యుఁడను.

మఱొక్క విషయము. ఈ వీరులు పుట్టి పెరుఁగుటచే మహోజ్జ్వలకీర్తి నార్జించిన వీరభూమిలోనే యీ కృతి మహోత్సవము జరుగుట చరిత్రాత్మకమైన విషయము. ఆంధ్రులను విజ్ఞానవసంతములారుచ్చు నాగార్జున కొండలో నిమ్మహాకృతిని స్వీకరించి, యొక యపూర్వానుభూతికిఁ దావల మైతినని యుప్పొంగుచుంటిని.

ఆంధ్రుల చరిత్రకు సంబంధించిన యీ వీరభారతమునకు మకుటాయమాన మగునీ "యలుగురాజును" స్వీకరించు నదృష్టము గలిగినందుల కెంతయు గర్వించుచుఁ దక్కుంగల భాగములను వీలైనంత త్వరలో నాంధ్రుల కందించు నవకాశము నాయురారోగ్యాదుల నీ కవీంద్రున కొసఁగ సదా భగవంతునిఁ బ్రార్థించుచున్నాఁడను.

నాగార్జునకొండ
—6—47

మేకా గన్నయ్యచౌదరి
కూచిపూడి

నా కృతులు

నాయకురాలు	౨	౦	౦
మగువ మాంచాల	౧	౦	౦
సిద్ధాశ్రమము	౧	౦	౦
ప్రేమాలోకము	౧	౦	౦
క్షేత్రలక్ష్మి	౧	౦	౦
త్రివేణి	౧	౮	౦
గాథావళి	౦	౮	౦
నీతిమంజరి	౦	౮	౦
రైతు(హరికథ)	౦	౮	౦
అలుగురాజు			
(ప్రథమభాగము)	౧	౮	౦
(ద్వితీయ భాగము)	౧	౪	౦

పుస్తకములకు

వేటుకూరి వేంకటనరసయ్య,
ఇ. బి. హెచ్ స్కూలు
నిడుబ్రోలు.

రాబోవు గ్రంథము
రుద్రమదేవి